Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..


epaper.telanganaveena.com సంపుటి :2 సంచిక: 65 హైదరాబాద్ 27 బుధవారం, నవంబర్ 2024 పేజీలు: 8 రూ.3/-




## ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని పూర్తిగా చదవలేదు : రాహుల్

**న్యూఢిల్లీ, నవంబర్ 26 (తెలంగాణ వీణ):**

ప్రధాని నరేంద్ర మోదీ కచ్చితంగా రాజ్యాంగాన్ని చదవలేదని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్య క్రమంలో పాల్గొని ఆయన మాట్లా డారు. ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని చదవలేదన్న గ్యారెంటీ ఇవ్వగలనని అన్నారు. ఒకవేళ ఆయన ఈ పుస్తకాన్ని చదివి ఉంటే, ప్రతి రోజు ఇలాంటి పనులు చేసేవాడు కాదు అని రాహుల్ అన్నారు. సంవిధాన్ రక్షక్ అభి యాన్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిందని, కులగణన అనేది సమాజానికి మెగా హెల్త్ చెకప్ లాంటిందని ఆయన అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించేది గాంధీ కుటుంబం మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. మేం అంతా ఆ కుటుంబం వైపు మద్దతుగా ఉన్నామన్నారు.



## ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లతో ఓటింగ్‌లో అవకతవకలు

- ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్ పేపరే కావాలి
- బ్యాలెట్ పేపర్ ఓటింగ్ అవసరంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తాం
- కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే



**న్యూఢిల్లీ, నవంబర్ 26(తెలంగాణ వీణ):**

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లతో ఓటింగ్‌లో అవకతవకలు జరుగుతున్నాయని, వాటికి బదులుగా ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్స్‌నే వినియోగించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈవీఎంలలో ఎలాంటి లోపాలు లేవని, ఈవీఎంలకు వ్యతిరేకంగా వచ్చే ఫిర్యాదులను తాము ఎంటర్‌టైన్ చేయదల్చుకోలేదని కేఏ పాల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజే ఖర్గే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.'ఈవీఎంలను పక్కన పెట్టాలంటే మనం అందరం ఒక్కతాటిపైకి రావాల్సిన అవసరం ఉంది. నేను ఎన్నికల గురించి మాట్లాడాలనుకోవడం లేదు. అయితే ఈవీఎంల కారణంగా పేద, బడుగు బలహీన వర్గాల ఓట్లు వృథా అవుతున్నాయి. వాళ్లంతా బ్యాలెట్ పేపర్ ఓటింగ్‌నే కోరుకుంటున్నారు' అని ఖర్గే చెప్పారు. ఢిల్లీలోని తల్కతోరా స్టేడియంలో జరిగిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో ఖర్గే మాట్లాడారు. 'ఈవీఎంలు వాళ్ల దగ్గరే పెట్టుకోనివ్వండి. మాకు ఈవీఎంలు వద్దు. మేం బ్యాలెట్ పేపర్‌తో జరిగే ఓటింగ్‌ను కోరుకుంటున్నాం.' అని ఖర్గే అన్నారు. బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ కోసం రాహుల్‌గాంధీ మరోసారి భారత్ జోడో యాత్ర చేయాలని ఖర్గే కోరారు. బ్యాలెట్ పేపర్ ఓటింగ్ అవసరంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని అన్నారు. అందుకోసం ఇతర రాజకీయ పార్టీలతో కూడా మాట్లాడుతామని చెప్పారు.

### భరోసా ఇచ్చేందుకు వెళ్తుంటే అడ్డుకోవడం సిగ్గుచేటు

## స్వేచ్ఛను హరిస్తే ఊరుకోం



**హైదరాబాద్, నవంబర్ 26 (తెలంగాణ వీణ):**

ఫుడ్ పాయిజన్‌తో చనిపోయిన వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మిని పోలీసులు అడ్డుకోవడంపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బిడ్డను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ తల్లిదండ్రులకు భరోసా ఇచ్చేందుకు వారి గ్రామా నికి వెళ్తున్న ఎమ్మెల్యేతోపాటు ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు.

తల్లిదండ్రుల ఆవేదనను ప్రపంచానికి చూపేందుకు వెళ్తున్న మీడియాను సైతం గ్రామానికి పది కిలోమీటర్ల దూరంలో బారికేడ్లు వేసి అడ్డుకోవడం అప్రజాస్వామికమని, మీడియా స్వేచ్ఛను హరించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాంకిడి గురుకుల విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడం ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమేనని చెప్పారు. ప్రభుత్వం తమ తప్పేం లేదన్నట్లు వ్యవహరించినంత మాత్రాన విద్యార్థిని ప్రాణం తీసిన పాపం ఊరికే పోదన్నారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవం అంటూ దేశ వ్యాప్తంగా గొప్పగా జరుపుకుంటున్నాం కానీ, ఆ రాజ్యాంగ సూత్రాలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా తుంగలో తొక్కుతున్నదని మండిపడ్డారు. ప్రశ్నిస్తే కేసులు, గొంతెత్తితే దాడులు, ప్రజా ప్రతినిధుల హౌజ్ అరెస్టులు, మీడియాపై కఠిన ఆంక్షలని విమర్శించారు. ఇదేమి రాజ్యం రేవంత్ రెడ్డి అంటూ ఎక్స్ వేదికగా నిలదీశారు. వాంకిడి గురుకులంలో ఫుడ్ పాయిజన్ వల్ల బిడ్డను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ తల్లిదండ్రులకు భరోసా ఇచ్చేందుకు వారి గ్రామానికి వెళ్తున్న ఎమ్మెల్యే కోవా లక్ష్మి సహా ప్రజా ప్రతినిధులను అడ్డుకోవడం సిగ్గుచేటు.

## ఇచ్చిన మాట ప్రకారం కులగణన

- కులగణనతోనే ఆర్థిక, సామాజిక న్యాయం
- రాహుల్ మాట మేరకు తెలంగాణలో విజయవంతం
- ఏఐసీసీ సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో సీఎం రేవంత్ 2





## మహారాష్ట్రకు మంచి నాయకత్వం రావాలి

### సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు..!

**ముంబై, నవంబర్ 26(తెలంగాణ వీణ):**

మహారాష్ట్ర శాసనసభ పదవీకాలం నేటితో ముగియనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవికి ఏక్‌నాథ్ షిండే రాజీనామా చేశారు. గవర్నర్ రాజీనామాను ఆమోదించి, కొత్త ముఖ్యమంత్రిని నియమించే వరకు తాత్కాలిక ముఖ్యమంత్రిగా ఏకనాథ్ షిండేను నియ మిస్తూ లేఖను అంద జేశారు. ప్రమాణస్వీకార కార్యక్రమం వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా వ్యవహరించాలని గవర్నర్ ఏక్నాథ్ షిండేను ఆదే శించారు. అయితే రాష్ట్రంలో మహాకూటమి ప్రభుత్వం భారీ విజయం సాధించింది. రాష్ట్రంలోని 288 స్థానాల్లో మహాకూటమి 230 సీట్లను గెలుచుకుంది. మహా వికాస్ అఘాడి భారీ ఓటమిని చవిచూసింది.

## ఇజ్రాయెల్‌పై 250 రాకెట్స్ పయోగించిన హెజ్బొల్లా..

### ఇజ్రాయెల్, గాజా మధ్య బాంబుల మోత

వివరాలు 2లో



## మీటింగులలో కేసీఆర్‌ను తిట్టటమే సీఎం పని

- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ భారీ విజయం ఖాయం
- రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదే
- ఢిల్లీవాళ్లకు కోపం వస్తే ఆయన పదవి ఊడుతది
- అప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం..
- కానీ నాలుగేళ్లు వేచి చూడాల్సిందే
- దేవుళ్ల మీద ఒట్లు, హామీలకు తూట్లు..
- ప్రజల దగ్గరకు పోతే జనాలు సీఎంను ఛీ కొట్టే పరిస్థితి
- కొడంగల్‌లో రైతులకు దగ్గరకు వెళ్లలేని పరిస్థితి రేవంత్‌ది
- నేరెళ్ల బాధితులకు న్యాయం చేశాం..
- కేసీఆర్ మాత్రమే తెలంగాణ మనిషి.
- సిరిసిల్లలో దీక్షాదివస్ సన్నాహక కార్యక్రమంలో కేటీఆర్ 2



Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## ఇందుగలడు.. అందు లేడని లేదు.. సర్వం అదానీ!



రాజకీయంగా దేశంలో రెండవ అతి పెద్ద రాష్ట్రం మహారాష్ట్రలో భారీ విజయ సాధించటంతో భారతీయ జనతా పార్టీ శ్రేణులు ఆనందోత్సహాలు జరుపుకుంటున్నాయి. ఇదే సమయంలో కేంద్రంలోని అధికార పార్టీకి అదానీ వ్యవహారం తల నొప్పిగా మారింది. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీకి గత కొన్నేళ్లుగా అదానీ విషయంలో ప్రతిపక్షాల నుంచి అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఇప్పుడు అమెరికాలో గౌతమ్ అదానీపై క్రిమినల్ కేసు నమోదు కావటంతో ఇక్కడ ప్రధానీ మోడీ పరిస్థితి ఇరకాటంలో పడ్డట్టైంది. పార్లమెంటు శీతాకాల సమావేశాల తొలిరోజే ఉభయసభల్లో గందరగోళం చెలరేగింది. దీనిపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ద్వారా విచారణ జరిపించాలని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. పార్లమెంటులో దీనిపై చర్చకు ప్రభుత్వం భయపడుతోందని విమర్శించింది. ఈ గందరగోళం మధ్య ఉభయ సభలు వాయిదాపడ్డాయి, తగిన వివరణ వచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. అదానీ విషయంలో ప్రభుత్వ తీరును ఆప్, తృణమూల్ కాంగ్రెస్ వంటి ఇతర పార్టీల ఎంపీలూ తప్పుబట్టారు.అదానీ కంపెనీలు కేంద్ర బిందువుగా గత నాలుగైదు రోజులుగా దేశవ్యాప్తంగా దుమారం రేగుతున్న విషయం తెలిసిందే. ఇక, రెండు తెలుగు రాష్ట్రాలలోనూ రాజకీయం అదానీ వ్యవహారం చుట్టే నడుస్తోంది. ఏపీ, తెలంగాణలో ఇప్పుడు ఈ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా పత్రికా సమావేశంలో.. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం విరాళం సేకరించడంపై కొందరు పాత్రికేయులు రాహుల్‌గాంధీని అడిగారు. ఒకపక్క సీఎం రేవంత్‌రెడ్డి విరాళాలు సేకరిస్తుంటే.. మరోపక్క మీరు ఎలా అదానీ తప్పులను ప్రశ్నిస్తారని రాహుల్ వద్ద ప్రస్తావించారు. ఇది తెలంగాణలో చర్చనీయమైంది. అదానీ విషయంలో తను గతంలోనే నేను వివరణ ఇచ్చానని... రాహుల్ కూడా అదానీపై తన పోరాటాన్ని విస్పష్టంగా ప్రజలకు వెల్లడించారని సీఎం రేవంత్ రెడ్డి చెబుతూ వస్తున్నారు. చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఏదైనా అంశంలో టెండర్లు పిలిస్తే.. అదానీనే కాదు.. అంబానీ, టాటా, బిర్లా వంటి వారు ఎవరైనాసరే.. నిబంధనల ప్రకారం ఆ టెండర్లను దక్కించుకుంటే.. వారికి రాజ్యాంగబద్ధమైన రక్షణ ఉంటుందని, వారు పెట్టుబడులు పెట్టడానికి అవకాశం ఉంటుందని రాహుల్‌గాంధీ స్పష్టంగా వివరించారు. అయినప్పటికీ బీఆర్ఎస్ పదే పదే అదానీ విరాళం వ్యవహారాన్ని ప్రస్తావిస్తోంది. దీంతో సీఎం రేవంత్ రెడ్డీ గులాబీ నేతలపై ఎదురుదాడికి దిగారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అదానీ సంస్థలతో చేసుకున్న ఒప్పందాలు చాలానే ఉన్నాయని గుర్తుచేస్తున్నారు. అంతే కాదు 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'కి అదానీ గ్రూప్ ఇస్తాన న్న రూ.100 కోట్ల విరాళాన్ని తెలంగాణ ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా లేదని సీఎం ప్రకటించారు. పక్క రాష్ట్రాలు, దేశాల్లో అదానీ గ్రూప్ కంపెనీల విషయంలో జరుగుతున్నవివాదానికి.. తెలంగాణ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని రేవంత్ రెడ్డి స్పష్టంచేశారు. క, పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో కూడా అదానీ-జగన్ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. ఈ వ్యవహారంపై అధికార టీడీపీ ఎలా వ్యవహరిస్తుంది అనేది ఆసక్తిని కలిగిస్తోంది. రాష్ట్రంలో జగన్ రాజకీయ ప్రత్యర్థి కాగా..కేంద్రంలో బీజేపీ మిత్రపక్షంగా ఉంది. మెడీ, అదానీ అత్యంత సన్నిహితులు అనే విషయం బహిరంగ రహస్యమే. ఇప్పుడు దీనిపై పార్లమెంట్లో టీడీపీ ఎలా వ్యవహరిస్తుందో చూడాల్సి వుంది. కాగా. అదానీతో ఒప్పందానికి సంబంధించి జగన్‌మోహన్‌రెడ్డి తేలుకుట్టిన దొంగలా వ్యవహరిస్తున్నారని లెఫ్ట్ పార్టీలు మండిపడుతున్నాయి. ఈ ఒప్పందం వల్ల రాష్ట్ర ప్రజలపై రూ. లక్ష కోట్ల భారం పడుతుందని విమర్శిస్తున్నాయి. ప్రతిపక్షంలో ఉండగా దీనిపై విమర్శలు చేసిన తెదేపా నాయకులు ఇప్పుడు నోరెత్తకపోవటం విచిత్రంగా ఉంది. ఒప్పందంలో రూ. 2,029 కోట్ల అవినీతి ఉందని, అందులో రూ. 1,757 కోట్లు జగన్‌కు అందినట్లు అమెరికా న్యాయవిభాగం తేల్చిన విషయం తెలిసిందే. యూనిట్ రూ. 1.99కు వచ్చే విద్యుత్తును రూ. 2.49 చొప్పున కొనడానికి ఎందుకు ఒప్పందం చేసుకున్నారనేది ఆరోపణ. టీడీపీ సర్కార్ జగన్‌పై కనీస విచారణకు సిద్ధపడకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. దీనిపై కేంద్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు మౌనం వీడి జగన్‌పై చర్యలు తీసుకోవాలి. మరోవైపు, అదానీ కేసులో ఇప్పుడు మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. గౌతమ్ అదానీతో పాటు ఆయన సోదరుడి కుమారుడు సాగర్ అదానీకి యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (యూఎస్ ఎస్ఈసీ) సమన్లు జారీ చేసింది. సౌర విద్యుత్ కాంట్రాక్టులను పొందడానికి రూ.2,200 కోట్లు లంచం ఇచ్చారన్న ఆరోపణలపై తమకు వివరణ ఇవ్వాలని కోరింది.

మొదటి పేజీ తరువాయి

# ఇజ్రాయెల్‌పై 250 రాకెట్స్ ప్రయోగించిన హెజ్బొల్లా..

**గాజా, నవంబర్26(తెలంగాణ వీణ):**

ఇజ్రాయెల్, హెజ్బొల్లా మధ్య యుద్ధం తారాస్థాయికి చేరింది. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఇజ్రాయెల్, గాజా మధ్య బాంబుల మోత మోగుతోంది. తాజాగా హెజ్బొల్లా మిలిటెంట్ సంస్థ ఇజ్రాయెల్‌పై రాకెట్స్ వర్షం కురిపించింది. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 250 రాకెట్స్‌ను ఇజ్రాయెల్‌పైకి ఎక్కుపెట్టింది. హెజ్బొల్లా మిలిటెంట్ సంస్థ చరిత్రలో ఇదొక అతిపెద్ద దాడిగా ఆ సంస్థ ప్రకటించింది. ఇప్పటికే లెబనాన్ భూభాగంలోకి చొచ్చుకుపోయిన ఇజ్రాయెల్.. అక్కడ వరుస దాడులతో హమాస్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టింది. హమాస్ అనుబంధ సంస్థ అయిన హెజ్బొల్లాను కూడా అంతమొందించేందుకు ఇజ్రాయెల్ కంకణం కట్టుకున్నట్లు యుద్ధం చేస్తోంది. అందులో భాగంగానే హెజ్బొల్లా మిలిటెంట్స్‌కు గట్టి పట్టున్న దక్షిణ బేరూట్‌పై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో డజన్ల కొద్ది పౌరులు చనిపోయారు. భారీ అంతస్తుల భవనాలు నేలకూలాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారి సంఖ్య ఎంతో కూడా కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. హెజ్బొల్లాకు స్థావరాలు లేకుండా చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ చేసిన ఈ దాడికి హెజ్బొల్లా ప్రతీకారంతో రగిలిపోయింది. ఇక సమయం వృథా చేసి లాభం లేదనే నిర్ణయానికొచ్చిన హెజ్బొల్లా మిలిటెంట్స్... ఈసారి గోడౌన్లోంచి రాకెట్స్ బయటికి తీశారు. ఒకదాని తరువాత మరొకటి అన్నట్లు ఏకకాలంలో ఇజ్రాయెల్‌లోని నాలుగు లక్ష్యాలను టార్గెట్ చేస్తూ 250 రాకెట్స్‌ను ప్రయోగించారు. దక్షిణ ఇజ్రాయెల్‌లోని ఆష్దాదా నేవల్ బేస్ లక్ష్యంగా హెజ్బొల్లా ఈ మిస్సైల్స్ దాడి జరిపింది. వెంటనే టెల్ అవివ్‌లోని మిలిటరీ స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని అడ్వాన్స్‌డ్ రాకెట్స్ ప్రయోగించింది. అదే సమయంలో నగరానికి మరో వైపున ఉన్న గ్లిలాట్ ఆర్మీ ఇంటెలిజెన్స్ స్థావరంపై కూడా రాకెట్స్ గురిపెట్టింది. హెజ్బొల్లా వైపు నుండి 250 రాకెట్స్ దాడి జరిగినట్లుగా ఇజ్రాయెల్ డిఫెన్స్ వర్గాలు కూడా అంగీకరించాయి. హెజ్బొల్లా చేసిన మిస్సైల్స్ దాడుల్లో ఇదే అతిపెద్ద దాడిగా ఇజ్రాయెల్ రక్షణ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. హెజ్బొల్లా ప్రయోగించిన రాకెట్స్‌లో కొన్నింటిని ఇజ్రాయెల్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ విజయవంతంగా తిప్పికొట్టింది. ఇంకొన్ని రాకెట్స్ సెంట్రల్ ఇజ్రాయెల్‌పై పడ్డాయి. ఈ రాకెట్స్ ఎటాక్‌లో కొన్ని ఇళ్లు ధ్వంసమైనట్లుగా అసోసియేటెడ్ ఫ్రాన్స్ ప్రెస్ వెల్లడించింది. ఇంకొన్ని రాకెట్స్ ఏకంగా ఇజ్రాయెల్‌కి అతి ముఖ్యమైన టెల్ అవీవ్ నగరం వరకు చేరుకున్నాయని ఆ వార్తా సంస్థ తెలిపింది. ఇక్కడ కూడా రాకెట్స్ దాడిలో కొన్ని భవనాలు శిథిలమైనట్లు తెలుస్తోంది. ఏడుగురు గాయపడినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ వర్గాలు చెబుతున్నాయి. తాజా దాడులకంటే కొద్ది రోజుల ముందే హెజ్బొల్లా వైపు నుండి ఇజ్రాయెల్‌కు కాల్పుల విరమణకు ఒక ప్రతిపాదన వెళ్లింది. కానీ ఇజ్రాయెల్ అప్పుడు ఆ ప్రతిపాదనను లైట్ తీసుకుంది. అయితే, ఇటీవలే నెదర్లాండ్స్‌లోని ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు అరెస్ట్ వారెంట్ జారీచేసింది. ఇజ్రాయెల్ మాజీ డిఫెన్స్ చీఫ్ గల్లంట్ యోవ్‌కు కూడా ఈ అరెస్ట్ వారెంట్ జారీ అయింది. యుద్ధం పేరుతో లెబనాన్ గడ్డపై బెంజమిన్ నెతన్యాహు, గల్లంట్ సాగించిన మారణకాండను ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు తప్పుపట్టింది. ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు చేసిన ఈ వ్యాఖ్యలతో ప్రపంచ దేశాల ముందు నెతన్యాహు ఒక దోషిలా నిలబడాల్సి వచ్చింది. హెజ్బొల్లా ప్రయోగించిన 250 రాకెట్స్ దాడి తరువాత తాజాగా ఇజ్రాయెల్ ప్రధాని కాల్పుల విరమణ ఒప్పందానికి సూత్ర ప్రాయంగా అంగీకరించినట్లు సీఎన్ఎన్ తెలిపింది. అయితే, ఈ కాల్పుల విరమణకు కొన్ని షరతులు విధించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఇప్పటికే ఇజ్రాయెల్ తమ ఆధీనంలోకి తీసుకున్న భూభాగాన్ని తిరిగి ఇచ్చేందుకు బెంజమిన్ నో చెప్పినట్లు తెలుస్తోంది.

మొదటి పేజీ తరువాయి

# ఇచ్చిన మాట ప్రకారం కులగణన

**న్యూఢిల్లీ,నవంబర్26(తెలంగాణ వీణ):**

తెలంగాణలో ఇచ్చిన మాట ప్రకారం కుల గణన చేపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు, దళితులకు, ఆదివాసులకు భూ చట్టాలు తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. భారత్ జోడో యాత్ర పేరిట రాహుల్ గాంధీ అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ వారి ఇబ్బందులు తెలుసుకున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు గాంధీ పరివార్ ఉందని.. రాహుల్ గాంధీకి అండగా తాము ఉన్నామని వ్యాఖ్యానించారు. రైతుల తరఫున నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ ఆందోళన చేశారని.. అందుకే కేంద్రం నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందని వివరించారు. తెలంగాణ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా కులగణన చేపట్టింది. కొన్ని చోట్ల ఇప్పటికే ప్రజల నుండి వివరాలు నమోదు చేసుకుంది. మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షిస్తూ సర్వే సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్వేలో మొత్తం 85 వేల మంది ఎన్యుమరేటర్లు, 8,500 మంది సూపర్‌వైజర్లు పాల్గొంటున్నారు. ఇంటి నంబరు, యజమాని పేరు నమోదు చేసే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు పాల్గొంటున్నారు. ప్రతి కుటుంబంలో సభ్యులందరి ఫోన్, ఆధార్ నంబర్లు సహా సమస్త వివరాలతో కూడిన 75 ప్రశ్నలను అడిగి నమోదు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో మొత్తం 1,17,44,954 కుటుంబాలున్నాయని.. ఇళ్లను 87,092 ఎన్యూమరేషన్ బ్లాక్‌లుగా విభజించి కులగణన చేపట్టినట్లు రాష్ట్ర ప్రణాళిక శాఖ తెలిపారు.అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్?తోనే సాధ్యమని, రాహుల్ గాంధీ నాయకత్వంలో అందరికి సామాజిక న్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితర కీలక నేతలు హాజరయ్యారు. దేశంలో రాజ్యాంగ పవిత్రతను కాపాడింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. గాంధీ పరివార్ రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తుంటే.. మోడీ పరివార్ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తోందన్ని ÷ర్ అయ్యారు. రాజ్యాంగ పరిరక్షణలో రాహుల్ గాంధీ వెంట దేశ ప్రజలంతా ఉన్నారన్నారు. ప్రతి ఒక్క వర్గానికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసిందని.. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు కాపాడింది కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు. కుల గణనతోనే ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని.. ఇందుకోసమే దేశవ్యాప్తంగా కుల గుణన కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని తెలిపారు. దేశంలో సామాజిక న్యాయాన్ని అందించింది ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట ప్రకారమే తెలంగాణలో కుల గణన చేపట్టామని.. కుల గణన సర్వే ఇప్పటి వరకు 92 శాతం పూర్తి అయ్యిందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జన గణన సర్వేలోనూ కులాల లెక్కలు తీయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

మొదటి పేజీ తరువాయి


# మీటింగులలో కేసీఆర్‌ను తిట్టటమే సిఎం పని

**సిరిసిల్ల, నవంబర్ 26(తెలంగాణ వీణ):**

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే బీఆర్ఎస్ భారీ విజయం సాధించడం ఖాయమని కేటీఆర్ అన్నారు. సిరిసిల్లలో దీక్షాదివస్ సన్నాహక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదేనని.. ఢిల్లీవాళ్లకు కోపం వస్తే ఆయన పదవి ఊడుతదన్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమని.. కానీ నాలుగేళ్లు వేచి చూడాల్సిందేనన్నారు. సిరిసిల్లలో ప్రజలు ఛీ కొట్టిన సరే అధికారులను అడ్డం పెట్టుకొని ఎగురుతున్న కాంగ్రెస్ సన్నాసులను గుర్తుపెట్టుకుంటామన్నారు. మొన్న సీఎం వేములవాడకు వచ్చాడని.. నాలుగు మంచి మాటలు చెబుతాడనుకున్నానన్నారు. బాలల దినోత్సవమైనా, రాజీవ్ సద్భావన యాత్ర అయినా, ఆయన పుట్టిన రోజు అయినా.. వేములవాడలో మీటింగ్ అయినా సరే కేసీఆర్‌ను తిట్టటమే పని అని.. దేవుళ్ల మీద ఒట్లు, హామీలకు తూట్లు, కేసీఆర్‌పై తిట్లు ఇవి తప్ప నువ్వేం పీకినవ్ అంటూ మండిపడ్డారు. ప్రజల దగ్గరకు పోతే జనాలను సీఎంను ఛీ కొట్టే పరిస్థితి ఉందన్నారు. కొడంగల్‌లో రైతులకు దగ్గరకు వెళ్లలేని పరిస్థితి రేవంత్‌ది అంటూ విమర్శించారు.నేరెళ్లలో ఒక సంఘటన జరిగిందని.. బాధితులకు న్యాయం చేసేందుకు తాను ప్రయత్నం చేశానన్నారు. వాళ్లను కలిశానని.. వీలైనంత వరకు సాయం చేశానన్నారు. మీరు రాజకీయం చేసే ప్రయత్నం చేశారని.. నెరేళ్ల ప్రజలంతా మొన్నటి ఎన్నికల్లో మాకే అత్యధిక ఓట్లు వేశారన్నారు. ప్రజాస్వామ్యంలో పాలకులు అంటే ప్రజలతో తిట్లు తిన్నా సరే వారి మనసు గెలుచుకునే ప్రయత్నం చేయాలంటూ చురకలంటించారు. కొడంగల్‌లో రైతులు ఏం అడిగారు.. తమ భూములకు ఎక్కువ డబ్బులు ఇవ్వాలని కోరారన్నారు. తొమ్మిది నెలలుగా నిరసన చేస్తున్నారని.. ధర్నాలు చేస్తున్నారన్నారు. అయినా వాళ్లకు సీఎం సమయం ఇవ్వలేదన్నారు. సీఎం తమ్ముడు, మంత్రులు ఎవ్వరూ వాళ్లు బతిమాలినా పట్టించుకోలేదన్నారు. ఆఖరికి కలెక్టర్ ప్రజాభిప్రాయ సేకరణకు వెళితే నిరసన తెలిపారని.. అదే రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి.. ఉరికించి కొట్టేవారన్నారు. సీఎం కేవలం అదానీ, తన అన్న, అల్లుడు, బావమరిదికి అమృతం పంచేందుకు మాత్రమే పని చేస్తున్నాడని.. ప్రజల కోసం ఏమీ చేయలేదంటూ మండిపడ్డారు. 28 సార్లు ఢిల్లీకి పోయిండని.. ఫ్లైట్ ఛార్జీలు వృథా తప్ప 28 రూపాయలు కూడా తీసుకురాలేదనన్నారు. ఎనిమిది 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారని.. వారంతా 8 రూపాయల నిధులు లేదన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న పనులను గమనిస్తున్నారన్నారు.హైదరాబాద్‌లో ఓ ఆటో డ్రైవర్‌తో మాట్లాడితే ఈ ప్రభుత్వం పోయేందుకు ఏదైనా ఉపాయం లేదా అడుగుతున్నాడన్నారు. ఒకసారి ఓటు వేస్తే ఐదేళ్లు శిక్ష పడాల్నా అంటున్నాడని.. తప్పదు మరో నాలుగేళ్లు వీళ్లు పీక్క తింటూనే ఉంటారన్నారు. ఈ ముఖ్యమంత్రికి కనీస అవగాహన, పరిజ్ఞానం కూడా లేదన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా సిరిసిల్లలో నేతన్నలు ఉన్నారని.. మరి ఇక్కడ పెట్టాల్సిన నూలు డిపోను తీసుకొని పోయి వేములవాడలో పెట్టిండంటూ ప్రశ్నించారు. గుండుకు దెబ్బ తాకితే మోకాలి మందు పెట్టినట్లుగా ఉందన్నారు. ఇంతా తెలివైన వాళ్లు ఉండటం మన అదృష్టమన్నారు. ఏడాది పాలనలో ముఖ్యమంత్రిని ప్రజలు ఇన్ని తిట్లు తిట్టటం నేను ఎప్పుడు చూడలేదన్నారు. మీడియా, యూట్యూబ్ వాళ్లు మైక్ పెడితే చాలు ఏమాత్రం సంకోచించకుండా రేవంత్ రెడ్డిని పొట్టు పొట్టు తిడుతున్నారన్నారు. ఆ తిట్లు విన్నాక రేషం ఉన్నోడైతే బిల్డింగ్ మీది నుంచి దూకి చస్తాడన్నారు. కానీ, రేవంత్ రెడ్డి కాబట్టి నడిచిపోతోందన్నారు. ఏడాదిలోపే ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఊహించలేదన్నారు. మనం పిలుపునిస్తే ఈ ప్రభుత్వానికి ప్రజలే సంవత్సరీకం పెట్టే పరిస్థితి ఉందన్నారు. అమ్మ విలువ, అన్నం విలువ లేనప్పుడే మనకు తెలుస్తుందన్నారు. అదే విధంగా ఇప్పుడు గ్రామ గ్రామాన కేసీఆర్ గురించే మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో నాచారంలోని చెప్పుల దుకాణం, హుజుర్‌నగర్‌లో నాయీ బ్రహ్మణుడి షాప్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తొలగిస్తుంటే వాళ్లు కేసీఆర్ ఎక్కడ ఉన్నావంటూ గుర్తు చేసుకుంటున్నారన్నారు. ఎప్పుడు ఎలక్షన్ వస్తుందా? కాంగ్రెస్ ను ఎప్పుడు పాతర పెడదామా? అని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు.2001 నుంచి ఇక్కడ జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండానే ఎగిరిందని.. మళ్లీ బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. ప్రజల్లో కేసీఆర్ పట్ల ఎనలేని వాత్సల్యం, ప్రేమ ఉందన్నారు. దాన్ని ఎలా అనుకూలంగా మలుచుకోవాలన్నదే మనం చేయాల్సిన పనన్నారు. మనుషులుగా మనం కూడా తప్పులు, పొరపాట్లు చేసి ఉండవచ్చని.. వాటి నుంచి ఏం నేర్చుకున్నామన్నదే ముఖ్యన్నారు. ఆనాడు 'కేసీఆర్ సచ్చుడో%ొ%తెలంగాణ తెచ్చుడో' అని కేసీఆర్ ఏ విధంగా తెలంగాణ తెచ్చారో గుర్తు చేసుకోవాలని సూచించారు. కేసీఆర్ స్ఫూర్తితో కాంగ్రెస్, బీజేపీకి వ్యతిరేకంగా మహా సంకల్ప దీక్ష చేయాల్సి ఉందన్నారు. తెలంగాణ తెచ్చిన దానికన్నా కేసీఆర్‌కు వచ్చే పెద్ద పేరు ఇంకేమీ లేదన్నారు. తెలంగాణ ఆడబిడ్డలు, తెలంగాణ రైతులు, నేతన్నలు, వృద్ధులు, తెలంగాణ ప్రజానీకానికి మేలు జరగాలంటే కేసీఆర్ కావాలన్నారు. విడిపోతే.. చెడిపోతాం అంటూ మొన్న మహారాష్ట్ర ఎన్నికల్లో ఒక నినాదం బాగా పాపులర్ అయ్యిందని.. మనం కూడా ఎన్నికలు వస్తే విడిపోకుండా జాగ్రత్త పడాలని.. లేకపోతే అన్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ మీద గులాబీ జెండాకు ఉన్న ప్రేమ ఢిల్లీ పార్టీలకు ఉండదని.. కేసీఆర్ మాత్రమే తెలంగాణ మట్టి మనిషి అవుతాడని.. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఢిల్లీ మనుషులేనన్నారు. మన నాయకుడి పోరాటం, తెలంగాణ విద్యార్థుల బలిదానాన్ని దీక్షా దివస్ సందర్భంగా మరోసారి గుర్తు చేసుకోవాల్సి ఉందన్నారు. ఆనాడు తెలంగాణ ఇయ్యాక తప్పని పరిస్థితిని తీసుకొచ్చింది కేసీఆర్ అని.. నవంబర్ 29, 2009 నాడు కేసీఆర్ అనే బక్క మనిషి, ఉక్కు సంకల్పంతో చేపట్టిన దీక్ష కారణంగానే తెలంగాణ సాధ్యమైందని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటైన జూన్ 2వ తేదీ ఎంత ముఖ్యమో.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కీలక మలుపు అయిన దీక్షా దివస్ నవంబర్ 29 అంతే ముఖ్యమన్నారు. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9 వ తేదీ వరకు పదకొండు రోజులు జరిగిన దీక్ష కారణంగా అనివార్యంగా తెలంగాణ ఇవ్వాల్సి వచ్చిందన్నారు. ఏ రోజైతే తెలంగాణ ప్రకటన వచ్చిందో అదే డిసెంబర్ 9వ తేదీని విజయ దివస్‌గా జరుపుకుందామన్నారు. కాగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు హెచ్చరికలు జారీ చేశారు. బీఆర్ఎస్ నాయకులను పార్టీ మారాలని చెబుతున్నారట అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు రాజ్యాంగ దినోత్సవమని.. బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఆర్టికల్-3 ద్వారానే తెలంగాణ సాధ్యమైందన్నారు. అందుకే తెలంగాణ ప్రజలంతా ఆయనకు రుణపడి ఉంటారన్నారు. ఆయన చూపిన బాటలోనే బోధించు, పోరాడు, సమీకరించు అన్న విధానంలోనే కేసీఆర్ పోరాటం చేసి తెలంగాణ సాధించారని గుర్తు చేశారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

రఘునాథపురం గ్రామంలో అంగన్వాడీ బిల్డింగ్ కు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో నూతన అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు.అంతక ముందు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా గ్రామంలోని గ్రామపంచాయతీ కార్మికులకు జాతీయ ఉపాధి హామీ పథకంలో వందరోజులు పూర్తి చేసుకున్న వృద్ధులకు సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయవత్సవాలలో భాగంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నరు.అందులో భాగంగా ఆలేరు నియోజకవర్గం రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుక

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

రాజ్యాంగ దినోత్సవ వేడుకను పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సికింద్రాబాద్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సికింద్రాబాద్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన పవిత్ర గ్రంథం అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నాయకులు విద్యాసాగర్,భాస్కర్, గిరి, చంద్రశేఖర్, అంబాల రాజేశ్వర్, గడ్డం ప్రసాద్, బాచి, శివప్రసాద్, పి.విజయ్ న్యాయవాది సురేందర్,జీవీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## అన్ని వర్గాల వారికి సముచిత మైన న్యాయం

**తెలంగాణా వీణా హైదారాబాద్**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్యాంగ పరిధిలోనే పరిపాలన కొనసాగిస్తున్నారని పి సి సి అదికార ప్రతినిధి డాక్టర్ జ్ఞాన సుందర్ అన్నారు. గాంధీ భవన్ లో మంగళ వారం 75 వ రాజ్యాంగ దినోత్సవం ను పునస్కరించుకొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారత సంవిధానం గ్రంథ పుస్తకావిష్కరణ వాక్యన కర్తలు డా.లక్ష్మి నరసింహ విజయ గోవిందలు అందించిన పుస్తకాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విడుదల చేసిన సందర్బంగా అయన కొద్దిసేపు మాట్లాడారు. భారత రాజ్యాంగం ఎంతో పవిత్రమైనదని.అన్ని వర్గాల వారికి సముచిత మైన న్యాయం కల్పించేందుకు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మహాశయుడు బృహత్తరమైన ప్రణాళిక రూపొందించి తర తరాలకు ఉపయోగ పడే పుస్తకమని గుర్తు చేశారు.కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు కౌశిక్ యాదవ్ .ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి అధికార ప్రతినిధి లింగం యాదవ్ తదిరులు పాల్గొన్నారు.







## అంగన్ వాడి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఏం ఎల్ ఏ బిర్లా ఐలయ్య ,...



**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిగుట్ట మండలం మాసాయి పేట గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





## నాచారం డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.. డా .B R అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన బీజేపీ పార్టీ

**మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్..**

**తెలంగాణ వీణ/నాచారం:**

భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. డా: %దీ =% అంబేద్కర్ గారి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి పార్టీ ఆదేశానుసారం రాజ్యాంగాన్ని స్వీయసమర్పణ చేసుకుంటున్నట్లు ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, మల్లెల నర్సింగ్ రావు ,మల్క ప్రకాష్, తాడూరి శ్రీనివాస్,శ్రీధర్ రెడ్డి, గంధమల్ల గోపి,మోహన్ రెడ్డి, నవీన్ కుమార్,కొరపాక అంజి,పాదం వెంకటేష్, ముల వెంకటేష్, వెంకటేశ్వర్లు, దయ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, వెంకటేశ్వర్లు, నవీన్ రెడ్డి, క్రాంతి కుమార్, రవి కాంత్,మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాణి మరియు ఇతర నాయకులు కార్యకర్తలు.



## మహాలక్ష్మి నగర్ మార్గం మార్చేందుకు కృషి చేస్తా: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**తెలంగాణవీణ, కాప్రా**

చర్లపల్లి రైల్వే టెర్మినల్ మార్గం కోసం ప్రత్యామ్నాయం రహదారులు ఉన్నపటికీ మహాలక్ష్మి నగర్ కాలనీలోని ఇళ్లు తొలగించాలని అధికారులు తీసుకున్న నిర్ణయం వెనక్కి తీసుకునేలా ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి ని మంగళవారం చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ నూతన కార్యవర్గం కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు విన్నవించారు. సీసీఎస్ చేపట్టే కార్యక్రమాలను ఎమ్మెల్యే అభినందించి నూతన కార్యవర్గాన్ని సత్కరించారు. సీసీఎస్ తీసుకొచ్చే ప్రజల సమస్యలను వందశాతం పరిష్కారం చేస్తానని భరోసా ఇచ్చారు. అధికారులు సైతం సీసీఎస్ వేదికగా వెలుగులోకి వచ్చే ఇబ్బందులు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షుడు ఎంపల్లి పద్మా రెడ్డి, నాయకులు నేమురి మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, గంప కృష్ణ, శ్రీనివాస్ నాయక్, కట్కూరి బుచ్చిరెడ్డి, పనగట్ల చక్రపాణి గౌడ్, సారా వినోద్ ముదిరాజ్, సింగిరెడ్డి నరసింహారెడ్డి, యావపురం రవి, బీవీ నరసింహారెడ్డి, బర్ల రామచంద్రారెడ్డి, కొండగళ్ల అశోక్, షాబాద్ దామోదర్ రెడ్డి, ఉల్లెంగుల శివలింగం, శ్యామ్, లంక దాసరి సుధాకర్, కొమ్ము రమేష్, కొమ్ము సురేష్, రాళ్ల బండి శ్రీనివాస్, వీరబ్రహ్మం, జైపాల్ రెడ్డి, తిరుమల కృష్ణ గౌడ్, బూరుగు నరసింహ, శ్రీశైలం, చలమారెడ్డి, నరసింహారావు, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు...

**తెలంగాణవీణ, కాప్రా**

విద్యుత్ మరమ్మతుల కారణంగా కుషాయిగూడ నాగార్జున నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని, 33/11 కెవి సాకేత్ సబ్ స్టేషన్ పరిధిలోని జై జవాన్ కాలనీ ఫీడర్ పరిధిలోని న ఆదర్శనగర్ జి ఆర్ రెడ్డి నగర్ దేవి నగర్ జై జవాన్ కాలనీ మారుతి నగర్, సాకెట్ టవర్స్ తిరుమల హార్మోని, రాజరాజేశ్వరి కాలనీ, ల్యాండ్ మార్క్ జ్యోతి బిల్డర్స్ జమ్మిగడ్డ ఫీడర్ పరిధిలోని జై కిసాన్ కాలనీ స్థాయిలో కాలనీ భగత్ నగర్ నెహ్రూ నగర్ విరాట్ నగర్ శివ సాయి నగర్ సింగిరెడ్డి స్వామి రెడ్డి నగర్ నాగార్జున నగర్ వెంకట సాయి ఎంక్లేవ్ భాగ్యనగర్ హనుమాన్ నగర్ డీమార్ట్ మిత్ర టవర్స్ ప్రాంతాలలో బుధవారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు, లెవెన్ కె.వి సాయి రామ్ నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాలలో మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాల నుండి 5:30 వరకు సాకేత్ ప్రణామం ఫీడర్ లో పరిధిలోని సాయిబాబా నగర్వ ఇందిరానగర్ సాయి నగర్, సాకేత సాకేత్ ఫేస్ వన్ ఫేస్ టు ఫేస్ త్రీ శ్రీయుగ ఎంక్లేవ్ ప్రణామ అపార్ట్మెంట్స్, ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కుషాయిగూడ ఏఈ రామకృష్ణ తెలిపారు.



# మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన భవనం ప్రారంభం...
## కమిటీ ప్రమాణ స్వీకరణ మహోత్సవం...







**తెలంగాణవీణ, మేడ్చల్ జిల్లా ప్రతినిధి**

మేడ్చల్ కండ్లకోయలోని నిమ్మల కన్వెన్షన్ హాల్ లో మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకరణ మహోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి హాజరై కండ్లకోయలో మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన భవన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ తో కలిసి మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటి, జిల్లా గ్రంథాలయ కమిటీ చేత ప్రమాణాస్వీకారం చేయించారు.కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకులు విఠల్ నాయక్ వైస్ చైర్మన్ గా , జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లం పూర్ణచంద్ యాదవ్, నాగిళ్ల బాల్ రెడ్డి మేడ్చల్ గ్రంథాలయ చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమానికి రాష్ట్ర గ్రంథాలయ ప్రరిషద్ చైర్మన్ డా.ఎం .డి.రియాజ్ ,రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ శోభారాణి ,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి , టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి , నక్క ప్రభాకర్ గౌడ్ , మున్సిపల్ చైర్ పర్సన్ లు , మండల, డివిజన్ ల ఇంచార్జిలు , చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి , మాజీ కార్పొరేటర్ ధన్ పాల్ రెడ్డి , ఏ ఎస్ రావ్ నగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ , కాప్రా,ఏ ఎస్ రావ్ నగర్, చర్లపల్లి , మల్లాపూర్ డివిజన్ ల కాంగ్రెస్ నాయకులు భూపాల్ రెడ్డి , పీ మల్లా రెడ్డి , కప్పర సాయి , అజీజ్ , బాబూరావ్ , నరేందర్ గౌడ్ , జి సత్యనారాయణ , సంతోష్ చారి ,లింగం , టి శ్రీహరి , బాలయ్య , నర్సింహ జి రామ్ చందర్ , హరి , టి శ్రీకాంత్ , సాయి యాదవ్ , నాగరాజ్ యాదవ్ , సుధాకర్ యాదవ్ , సతీష్ యాదవ్ , మురళి , షాబుద్దీన్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ గౌడ్ , వికాస్ రెడ్డి , ఇమ్రాన్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# చోరీకి గురైన సెల్ ఫోన్లు రికవరీ?

**తెలంగాణ వీణ, చేగుంట, నవంబర్ 26**

చేగుంట మండల వ్యాస్తంగా ఇటీవల సెల్ ఫోన్‌పోగొట్టుకున్న బాధితులకు అధికారులు ఫోన్ రికవరీ చేసి అందజేశారు. వివిధ సందర్భాల్లో సెల్ ఫోన్లుపోగొట్టుకున్న బాధితులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారాజ్జ ఫిర్యాదు చేశారు. ఐదుగురు బాధితుల సెల్ ఫోన్లు రికవరీ చేయగా ఎస్ఐ చైతన్యకుమార్ రెడ్డి నేడు వారికి అందజేశారు. ఎవరైనా ఫోన్‌పోగొట్టుకున్నట్టయితే వెంటనే సీఐఆర్ లో ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.



# ఎంపీడీవో చిన్నారెడ్డి ఆధ్వర్యంలో ఓటర్ జాబితాను పరిశీలించిన వివిధ పార్టీ మండల అధ్యక్షులు

**తెలంగాణ వీణ, చేగుంట, నవంబర్ 26**

చేగుంట మండల ఎంపీడీవో చిన్నారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ పార్టీస్ మీటింగ్ అధ్యక్షులతో ఓటర్ లిస్టు జాబితా పెరిగిందని తెలియజేస్తూ వివరాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు చింతాల భూపాల్ తదితరులు పాల్గొన్నారు,



# కె జి వి బి న్యాల్కాల్ హాస్టల్ ఆకస్మిక తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్

**తెలంగాణ వీణ ప్రతి నిధి జహీరాబాద్**

న్యాల్కాల్ మండలంలో కె జి వి బి హాస్టల్ ఆకస్మిక తనిఖీ చేసినా స్పెషల్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి,తహసీల్దార్ భూపాల్ విద్యార్థుల తో కలసి వారికి సౌకర్యాలు ,భోజనం పట్ల తెలుసుకొని వారితో కలిసి భోజనం చేశారు హాస్టల్ సిబ్బంది తో మాట్లాడుతూ విద్యార్థుల పట్ల భాధ్యత గా వారి మంచి యోగక్షేమాలు ,భోజనం పైన ప్రత్యేక శ్రద్ధ చూపాలని నాణ్యమైన విద్య బోధించాలని విద్యార్థుల పట్ల నిరక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు కార్యక్రమంలో ఎంపీడీవో రాజశేఖర్, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు





# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**తెలంగాణ వీణ/తార్నాక:**



భారత రాజ్యాంగ దినోత్సవ 1949 నవంబర్ 26 వేడుకలను మంగళవారంతార్నాక డివిజన్లోని పలు ప్రాంతాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కృషిని స్మరించుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో భారత రాజ్యాంగ దినోత్సవం ప్రాముఖ్యతపై వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికేట్లు అందజేశారు. ఈ మేరకు లాలాపేటలోని రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పలువురు దళిత బహుజన నాయకులు పూలమాల సమర్పించి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బండి మహేశ్ బాబు, పి.బి శేఖర్. కె. వెంకటేష్, శ్రీనివాస్, బాలకృష్ణ. పురుషోత్తం, వేణు, విజయ. ఆంజనేయులు తదితరులున్నారు.తార్నాక చింతల్ బస్తీలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి బస్తీ నాయకులు పూలమాల సమర్పించారు. ఈ కార్యక్రమంలో తుంగ లక్ష్మణ్, చిన్న రాజయ్య, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.ప్రకాశం ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ డెవలప్మెంట్ స్టడీస్- ట్రస్టు ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మెన్ డాక్టర్ పులికంటి మోహన్రావు పాల్గొని కీలక ఉపన్యాసం చేస్తూ ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగంపై అవగాహన కల్గి ఉండాలన్నారు. భారత రాజ్యాంగ కూర్పులో డా. బిఆర్ అంబేద్కర్ ఎంతో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ప్రపంచ దేశాల్లోనే భారత రాజ్యాంగం అత్యంత పటిష్టమైన చెక్కుచెదరనిదనీ పేర్కొన్నారు. ఈ సదస్సులో డా. టివి రావు, రాజశేఖర్, పి. రామ్మోహన్రెడ్డి తదితరులున్నారు.



# కేరళలో ఘోర రోడ్డు ప్రమాదం
## రోడ్డు పక్కన గుడారాలను ఢీకొట్టిన ట్రక్కు ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి

**త్రిసూర్, నవంబర్ 26(తెలంగాణ వీణ):**

కేరళలోని త్రిసూర్ జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వల్పాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై రోడ్డు పక్కన నివసిస్తున్న సంచార జాతుల గుడారాలను వేగంగా వచ్చిన ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి చెందారు. లారీ ఢీకొన్న ఘటనలో గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. తెల్లవారుజామున 4:30 గంటల ప్రాంతంలో గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఘటనపై సమాచారం ఇస్తూ, గాయపడిన ఐదుగురిని త్రిసూర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో చేర్చామని, వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. పిల్లల్లో ఒకరికి ఏడాదిన్నర కాగా మరొకరికి నాలుగేళ్లు. మృతులంతా తమిళనాడు వాసులుగా గుర్తించారు. ఈ ఘటనకు కారణమైన లారీ డ్రైవర్, క్లీనర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు.

# హరీశ్‌రావును కలిసిన టీటీడీ చైర్మన్

**హైదరాబాద్, నవంబర్ 26 (తెలంగాణ వీణ):**

మాజీ మంత్రి హరీశ్‌రావును ఆయన నివాసంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బీఆర్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడికి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. మీడియా రంగంలో సుదీర్ఘకాలంగా విశేష సేవలు అందించిన నాయుడికి కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి సేవ చేసే భాగ్యం పొందడం అదృష్టమని హరీష్ రావు అభిప్రాయపడ్డారు. టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తారని హరీష్ రావు విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమలలో స్వామి దర్శనం కోసం వస్తున్నందున, తెలంగాణ శాసనసభ్యులు, శాసన మండలి సభ్యుల సిఫారసు లేఖలను పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా బీఆర్ నాయుడిని హరీష్ రావు కోరారు. తెలంగాణ భక్తులకు దర్శనం, వసతి వంటి సేవలను మెరుగుపరచడానికి ఈ చర్యలు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. హరీష్ రావు విజ్ఞప్తికి బీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించారు. తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సిఫారసు లేఖలను పరిగణనలోకి తీసుకోవడం గురించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో మాట్లాడతానని, టీటీడీ బోర్డులో చర్చించి, సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. సిద్దిపేటలో కూడా టీటీడీ దేవాలయం నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నందున, నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని హరీష్ రావు కోరారు. సిద్దిపేటతో పాటు కరీంనగర్ లో నిర్మాణంలో ఉన్న టీటీడీ దేవాలయ పనులను పూర్తి చేసేందుకు బోర్డులో చర్చిస్తామని నాయుడు హామీ ఇచ్చారు.

# క్షీణించిన రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఆరోగ్యం..!!
## అపోలో ఆస్పత్రిలో చేరిన శక్తికాంతదాస్!- అసిడిటీతో బాధపడుతున్నట్లు తెలిపిన ఆస్పత్రి వర్గాలు

**న్యూఢిల్లీ, నవంబర్ 26(తెలంగాణ వీణ):**

భారత రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ ఆరోగ్య సమస్యతో చెన్నైలోని ఆస్పత్రిలో చేరారు. ఆయన చిన్నపాటి సమస్యతో అపోలో ఆసుపత్రిలో చేరారు. ఈ మేరకు అపోలో ఆసుపత్రి వర్గాలు ఒక ప్రకటన విడుదల చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ అసిడిటీతో బాధపడుతున్నారని, చికిత్స కోసం చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చేరినట్లు పేర్కొంది. ప్రస్తుతం అతను బాగానే ఉన్నారని, మరో 2-3 గంటల్లో డిశ్చార్జ్ అవుతారని వెల్లడించింది. అతని ఆరోగ్యానికి సంబంధించిన ప్రకటన కూడా %=దీ×% ప్రతినిధి విడుదల చేశారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ అసిడిటీతో బాధపడుతున్నట్లు తెలిపింది. వైద్య పరీక్షల కోసం చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చేరారని చెప్పారు.ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని ఆర్బీఐ అధికార ప్రతినిధి తెలిపారు. మరో 2-3 గంటల్లో డిశ్చార్జి కానున్నారు. చింతించాల్సిన పనిలేదు. ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ పదవీ కాలం కూడా డిసెంబర్ 10తో ముగియనుంది.ఉర్జిత్ పటేల్ హఠాత్తుగా రాజీనామా చేయడంతో ఆరేళ్ల క్రితం ఆర్‌బీఐ గవర్నర్‌గా శక్తికాంత దాస్ బాధ్యతలు చేపట్టారు. తన పదవీ కాలంలో, కోవిడ్ కారణంగా దేశంలో తలెత్తిన ద్రవ్యోల్బణం సమస్యను నియంత్రించడంలో ఆయన విశేషమైన కృషి చేశారు.




తెలంగాణ వీణ
జనరల్
27 బుధవారం, నవంబర్ 2024

# స్వామి వారికి లక్ష పుష్పార్చన

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని శ్రీ స్వామి వారి ఆలయ ముఖ మండపం నందు రంగు రంగు పూవులతో వైభవంగా లక్ష పుష్పార్చన నిర్వహించారు ఈ కార్యక్రమము లో ఈవో భాస్కర్ రావు మరియు భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు అయినారు







# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు.. మల్కాజిగిరి- దళిత నేతలు

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి..**

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం మల్కాజ్గిరి ఆనంద్ బాగ్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు అదేవిధంగా %ష్ర%నేరేడ్మెట్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రముఖ అంబేద్కర్ రిస్ట్ త్యాగరాజు గారు విచ్చేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ నిర్మాణ జాతిపిత విశ్వ జ్ఞాని భారతరత్న. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగం దేశ ప్రజలందరికీ సమన్వయం కల్పించింది 1948 నవంబర్ 26 తేదీన భారత రాజ్యాంగం ఆమోదించబడిన రోజు ఇప్పటికీ రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు కావస్తున్న రాజ్యాంగపరంగా ఏమి సాధించలేక పోతున్నామన్నారు భారతీయులైన హిందువులు ముస్లింలు క్రైస్తవులు సిక్కులు , ఏ మతాన్ని నమ్మని వారిచే ఒప్పుకున్న గ్రంథం మహా పవిత్రమైన రాజ్యాంగం అదే మన భారత రాజ్యాంగం అని కొనియాడారు అందరు కలిసి అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అవలంబించాలని ప్రభుత్వాలకు సూచించారు ఈ కార్యక్రమంలో దళిత నేతలు పి ఎస్ శ్రీనివాస్, గంగాధరి కృష్ణ ,ఈ గణేష్ ,రాజయ్య . లక్ష్మీపతి,, జిఎం రమేష్. నరేషతదితరులు పాల్గొన్నారు





# బలరాంనగర్ లో 28 లక్షల తో సీసీ రోడ్లు ప్రారంభం .. కార్పొరేటర్ శ్రావణ్

**తెలంగాణ వీణ, మల్కాజిగిరి..**

మల్కాజిగిరి పరిధిలోని బలరాం నగర్ లో 28 లక్షల తో సీసీ రోడ్డు పనులను మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రావణ్ మాట్లాడుతూగత 15 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని బలరాం నగర్ మొదటి వీధి, విజయ డైగ్నోష్టిక్స్ ఎదురు సందుల్లో వర్షం పడినప్పుడు నీళ్లు నిలవడం జరుగుతోందని తెలిపారు స్థానికులు , బలరాం నగర్ అసోసియేషన్ వారు ఈ సమస్యను మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ దృష్టికి తీసుకు రావడం తో వెంటనే నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు, సీసీ రోడ్లు శాంక్షన్ చేయించి పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. బాలరాంనగర్ లో అర్జున్ అపార్ట్మెంట్స్ వద్ద నాలా డిసైలటింగ్ మరియు మాన్ హెూల్ రిపేర్ పనులను జి. హెచ్. ఎం. సి, వాటర్ వర్క్స్ మరియు స్థానికులతో అధికారులతో కలిసి పరిశీలించారు ఈ కార్యక్రమం లో అధికారులు ఏ. ఈ నవీన్, నాగార్జున, రమేష్ కాలనీ సభ్యులు మండలి రధ కృష్ణ యాదవ, గోపాల్ సింగి, అడ్వాయిట్ కుమార్, క్రాంతి, స్వామి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# నిజామాబాద్ జిల్లాలో నకిలీ డాక్టర్లు

**తెలంగాణా వీణా హైదారాబాద్.**

నిజామాబాద్.బాన్సువాడ ప్రాంతాల్లో తెలంగాణా మెడికల్ కౌన్సిల్ రెండు బృందాలు గా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.నకిలీ వైద్యుల నిర్మూలన దిశగా మెడికల్ కౌన్సిల్ రాష్ట్ర వ్యాప్తంగా టీ.జి.ఎం.సీ.తనిఖీలు చేపట్టగా నిఖిలి వైద్యులు బయట పడ్డారు. తెలంగాణా వైద్య మండలి వైస్ ఛైర్మెన్ డా.శ్రీనివాస్.సభ్యులు బండారీ రాజ్ కుమార్.ఆధ్వర్యంలో ని యాంటీ క్వేకరి బృందం నిజామాబాద్.బాన్సువాడ లోని పలు నకిలీ వైద్య క్లినిక్ ల పై తనిఖీలు నిర్వహించారు.30 క్లినిక్ ల పై తనిఖీలు చేపట్టగా 15 మంది నకిలీ వైద్యులను గుర్తించారు. ఈ తనిఖీల్లో నకిలీ డిగ్రీ పేరుతో సమీర్ రాయ్.ప్రియాంక క్లినిక్.జుగల్ల రాయ్.దేవిక రాయ్.భారతి క్లినిక్.పేర్లతో కనీస విద్య అర్హత లేకుండా ఆధునిక వైద్యం చేస్తూ విచ్చల విడిగా యాంటీ బయోటిక్స్ ఇంజక్షన్లు వందల సంఖ్యలో బయట పడ్డాయి.వీరిపై ఎన్.ఎం.సీ.చట్టం 34.54.ప్రకారం కేసు నమోదు చేయనున్నట్లు. ఏడాది జైలు శిక్ష తో పాటు 5లక్షల వరకు జరిమానా విడిస్తారని డా శ్రీనివాస్ తెలిపారు.




# రోజురోజుకూ పెరుగుతున్న చలి తీవ్రత

## సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 9.3 డిగ్రీలుగా నమోదు

**హైదరాబాద్, నవంబర్ 26**

**(తెలంగాణ వీణ):**

తెలంగాణలో రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతున్నది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 15 డిగ్రీలలోపు కనిష్ఠ రాత్రి ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో చలి ఎకువగా ఉన్నదని వాతావరణ శాఖ తెలిపింది. ఇక ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలుచోట్ల ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 9.3 డిగ్రీలు నమోదయింది. అదేవిధంగా న్యాల్కల్‌లో 9.6 డిగ్రీలు, గుమ్మడిదలలో 10 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. ఇక మెదక్ జిల్లా శివ్వంపేటలో 10 డిగ్రీలు, సిద్దిపేట జిల్లా పోతిరెడ్డిపేటలో 10.2 డిగ్రీలు నమోదయింది. సోమవారం రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో రికార్డయిన విషయం తెలిసిందే. సిర్పూర్(యూ)లో రికార్డు స్థాయిలో 8.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో అత్యల్పంగా 8.8, ఆదిలాబాద్ జిల్లా బేలలో 9.9 డిగ్రీలు నమోదైంది. జోగులాంబ గద్వాలలో 15.1, సూర్యాపేటలో 15.6, వనపర్తిలో 15.9 డిగ్రీలుగా నమోదైంది. తూర్పు, ఈశాన్య ప్రాంతాల నుంచి రాష్ట్రం వైపు గాలులు వీస్తుండటమే చలి తీవ్రత పెరగటానికి కారణమని వాతావరణశాఖ



అధికారులు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా రానున్న మూడ్రోజులు చలి తీవ్రత మరింత అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆసిఫాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో 10 డిగ్రీలలోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మిగిలిన 27 జిల్లాల్లో 15 డిగ్రీల లోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ప్రతి ఏడాది డిసెంబర్‌లో ఉష్ణోగ్రతలు తకువ స్థాయికి పడిపోతుంటాయి. ఈ ఏడాది కొన్ని జిల్లాల్లో నవంబర్‌లోనే చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. పదేళ్లతో పోల్చితే ఈ నెల 23న రాత్రి నాలుగు జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు.






# మళ్లీ బీఆర్ఎస్ లోకి అరూరి రమేష్?

## మళ్లీ పార్టీ మారతారని జోరుగా ప్రచారం

**హైదరాబాద్, నవంబర్ 26(తెలంగాణ వీణ):**

బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మళ్లీ పార్టీ మారతారనే ప్రచారం జరుగుతోంది. అరూరి తిరిగి బీఆర్ఎస్ బాట పడుతున్నారనే ప్రచారం జరుగుతోంది. బీజేపీ కార్యక్రమాల్లో ఆయన పెద్దగా పాలుపంచుకోకపోవడం ఈ ప్రచారానికి ఊతం ఇస్తున్నాయి. దాదాపు పదేళ్ల పాటు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగి, ఎంపీ ఎలక్షన్స్ కు ముందు బీజేపీలో చేరిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మళ్లీ యూటర్న్ తీసుకోబోతున్నారా? కాషాయ కండువా వదిలి మళ్లీ కారు ఎక్కనున్నారా? వర్ధన్నపేట నియోజకవర్గంలో ఇప్పుడు ఇదే చర్చ జోరుగా నడుస్తోంది. బీజేపీ నుంచి లోక్ సభ బరిలో నిలిచిన ఆయన.. ఆ ఎన్నికల్లో ఓటమి తరువాత ఎక్కడా సరిగా కనిపించకపోవడం, పార్టీ కార్యక్రమాల్లోనూ పెద్దగా పాలుపంచుకోకపోవడం ఆయన పార్టీ మారబోతున్నారనే ప్రచారానికి కారణం అయ్యాయి. దీంతో మళ్లీ ఆయన బీఆర్ఎస్ కండువా కప్పుకోబోతున్నారనే చర్చకు దారితీశాయి. అధికారికంగా అరూరి నుంచి ఎలాంటి ప్రకటన వెలువడకపోయినా స్థానిక సంస్థల ఎన్నికలకు కాస్త అటుఇటుగా ఆయన పార్టీ మారడం ఖాయమనే ప్రచారం జరుగుతోంది. ఇదే విషయం గురించి ఆయన తన సన్నిహితులతో చర్చించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. అరూరి రమేష్ 2009 ఎలక్షన్స్ టైమ్ లో ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి చవిచూశారు. ఆ తరువాత తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ నుంచి వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థిగా 2014 లో పోటీ చేసి అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి కొండేటి శ్రీధర్ పై దాదాపు 86 వేల ఓట్లకు పైగా మెజారిటీతో విజయం సాధించారు. ఆ తరువాత 2018 ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పగిడిపాటి దేవయ్యపై 99 వేలకు పైగా ఓట్లు సాధించి బంపర్ మెజారిటీతో గెలుపొందారు. ఇలా రెండు సార్లు రికార్డు మెజారిటీతో విజయం సాధించిన ఆయన 2023 అసెంబ్లీ ఎన్నికల్లో లక్షకు పైగా మెజారిటీ సాధిస్తాననే ధీమాతో బరిలో నిలిచారు. కానీ వ్యక్తిగతంగా ఆయన క్యాడర్ పై ఉన్న వ్యతిరేకతతో పాటు కాంగ్రెస్ కు వచ్చిన హైప్ తో ఆయన చిత్తుగా ఓటమి పాలయ్యారు. దాదాపు 19,458 ఓట్ల తేడాతో అరూరి రమేశ్ కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు చేతిలో ఓటమి చవి చూశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత అరూరి రమేశ్ తన వ్యూహం మార్చుకున్నారు. ఎలాగైనా పవర్ లో ఉండాలనే ఉద్దేశంతో ఎంపీగా పోటీ చేసేందుకు నిర్ణయించుకున్నారు. కానీ బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తే లాభం లేదనే ఉద్దేశంతో నాటకీయ పరిణామాల నడుమ బీజేపీ లో చేరారు. అనుకున్నట్టుగానే బీజేపీ నుంచి ఎంపీ టికెట్ తెచ్చుకుని వరంగల్ లోక్ సభ స్థానం నుంచి బరిలో నిలిచారు. ప్రధానిగా మోదీకి ఉన్న క్రేజ్, క్షేత్రస్థాయిలో బీజేపీకి పెరిగిన ఓటు బ్యాంక్ తో ఎంపీగా గెలుపు తనదేనని భావించారు. కానీ పార్టీ మారినా క్షేత్రస్థాయిలో ఆయనతో పాటు ఆయన అనుచరులపై ఉన్న వ్యతిరేకత, అసెంబ్లీ ఎన్నికలతో కాంగ్రెస్ కు పెరిగిన బలం వల్ల ఆయన లోక్ సభ ఎన్నికల్లో కూడా ఓటమి చెందారు. వరంగల్ ఎంపీగా డాక్టర్ కడియం కావ్య గెలవగా.. ఆయన రెండో స్థానానికి పరిమితం అయ్యారులోక్ సభ ఎన్నికల తర్వాత అరూరి కొంతకాలం పార్టీ జిల్లా నేతలు, కార్యకర్తలతో టచ్ లోనే ఉన్నారు. ఈ మధ్య కాలంలో మాత్రం పార్టీ కార్యక్రమాలకు పూర్తిగా దూరం

# బంగ్లాదేశ్‌లో హిందూ నాయకుడు అరెస్ట్

## తీవ్రంగా ఖండించిన భారత్

**న్యూఢిల్లీ, నవంబర్ 26(తెలంగాణ వీణ):**

బంగ్లాదేశ్?లోని హిందూ నాయకుడు చిన్మోయ్ కృష్ణదాస్?ను అరెస్ట్ చేయడం, ఆయనకు బెయిల్ నిరాకరించడంపై భారత విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్?లోని హిందువులు, మైనార్టీలకు భద్రత కల్పించాలని అధికారులను కోరింది. చిన్మోయ్ కృష్ణదాస్ అరెస్టుకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్?లో శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న మైనార్టీలపై దాడులు ఆందోళనకరమని వ్యాఖ్యానించింది. "బంగ్లాదేశ్ సమ్మిలిత్ సనాతన్ జాగ్రన్ జోటే ప్రతినిధి, హిందూ నాయకుడు చిన్మోయ్ కృష్ణదాస్?ను అరెస్టు చేయడం, బెయిల్ నిరాకరించడం పట్ల తీవ్ర ఆందోళనతో ఉన్నాం. బంగ్లాదేశ్?లో మైనార్టీల ఇళ్లు, వ్యాపార సంస్థలపై దాడులు జరిగాయి. అలాగే చోరీలు, దేవతా విగ్రహాలు, దేవాలయాలు ధ్వంసం జరిగాయి. వాటికి సంబంధించి అనేక కేసులు నమోదయ్యాయి. అలాంటి సంఘటనలకు పాల్పడినవారు పరారీలో ఉన్నారు. శాంతియుతంగా న్యాయబద్ధమైన డిమాండ్లను కోరే హిందూ నాయకుడిపై ఆరోపణలు చేయడం దురదృష్టకరం" అని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. బంగ్లాదేశ్?లో చిన్మోయ్ కృష్ణదాస్?ను అరెస్ట్ చేయడంపై ఇశా ఫౌండేషన్ అధినేత జగ్గీ వాసుదేవ్ స్పందించారు. "ప్రజాస్వామ్యయుత దేశం మతతత్వ, నిరంకుశ దేశంగా మారడం వల్ల ఎలా విచ్ఛిన్నమవుతుందో చూస్తున్నాం. ప్రజాస్వామ్యం విలువలను అర్థం చేసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. మతం, జనాభా ఆధారంగా హింసించడం ప్రజాస్వామ్య దేశాల మార్గం కాదు. దురదృష్టవశాత్తు మన పొరుగు దేశం ప్రజాస్వామ్య సూత్రాలను వదిలేసింది. పౌరులందరికీ వారి అవసరాలు, నమ్మకాల ప్రకారం జీవించే హక్కు ఉంది. అలాంటి ప్రజాస్వామ్య దేశాన్ని తిరిగి నిర్మించడం బంగ్లాదేశ్?లోని ప్రతి పౌరుడి బాధ్యత" అని జగ్గీ వాసుదేవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ నాయకుడు చిన్మయ్ కృష్ణదాస్ అక్టోబరు 30న బంగ్లాదేశ్?లోని ఢాకాలో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ జెండాను అగౌరవపరచారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో చిన్మయ్ కృష్ణదాస్?పై కేసు నమోదు చేసిన పోలీసులు, ఢాకాలోని హజ్రత్ షాజలాల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్?లో సోమవారం అరెస్టు చేశారు. దాస్?ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసు డిటెక్టివ్ బ్రాంచ్ ప్రతినిధి రెజాల్ కరీం తెలిపారు. ఛటోగ్రామ్ పోలీస్ స్టేషన్?కు చిన్మయ్ కృష్ణదాస్?ను అప్పగించనున్నట్లు వెల్లడించారు. మరోవైపు, హిందూ నాయకుడు చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టును పలు హిందూ సంఘాలు ఖండించాయి. ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేశాయి.

# చిన్నారుల మరణాలన్నీ సర్కారీ హత్యలే

## ఫుడ్ పాయిజన్ ఘటనలపై దాసోజు శ్రవణ్ ధ్వజం

## విద్యార్థులు చనిపోతున్నా చలనం ఉండదా.. ?

## కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరంజన్ రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్, నవంబర్ 26(తెలంగాణ వీణ):**

గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టళ్లలో మరణమృదంగాలా అని మండిపడ్డారు. ఎవరిదీ పాపమని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. చిన్నారుల మరణాలన్నీ సర్కారీ హత్యలే అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఉరఫ్ విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యం, అసమర్థత కారణంగా తన సొంత జిల్లాలోని మక్తల్ మండలం మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మళ్లీ ఫుడ్ పాయిజన్ జరిగిందని దాసోజు శ్రవణ్ అన్నారు. మధ్యాహ్న భోజనం తిని పలువురు విద్యార్థులకు వాంతులు, తల నొప్పి, కడుపు నొప్పితో విద్యార్థులు విలవిలలాడిపోయారని పేర్కొన్నారు. మక్తల్ ఆస్పత్రికి 30 మంది విద్యార్థులను తరలించారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 48 మంది ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల మరణించారని దాసోజు శ్రవణ్ తెలిపారు. తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చారని అన్నారు. ఈ పాపం ఎవరిదీ అని ప్రశ్నించారు. ప్రత్యేక విద్యా శాఖ మంత్రి, పూర్తి బాధ్యతలతో ప్రత్యేక ప్రిన్సిపల్ సెక్రటరీని నియమించకుండా రేవంత్ రెడ్డి నిరంకుశ పరిపాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రి ఢిల్లీలో బిజీ బిజీగా ఉన్నారని.. ప్రిన్సిపల్ సెక్రటరీ హైదరాబాద్‌లో బిజీగా ఉన్నారని.. ఈ ఘటనలపై కనీస రివ్యూ కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం మీద బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల జీవితాలతో తమ నిర్లక్ష్యంతో, అసమర్థతతో చెలగాటం ఆడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరనేరానికి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరిద్దరూ ప్రజాకోర్టులో శిక్షార్హులే అని స్పష్టం చేశారు.

విద్యార్థులు మరణిస్తున్నా ఈ ప్రభుత్వంలో చలనం ఉండదా అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురై 20 రోజులకు పైగా చికిత్స పొంది గురుకుల విద్యార్థిని శైలజ మరణించిన మరుసటి రోజే.. మళ్లీ ఉమ్మడి పాలమూరులో ఫుడ్ పాయిజన్ ఘటన చోటుచేసుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మాగనూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఫుడ్‌పాయిజన్ కావడంతో 30 మందికిపైగా విద్యార్థులు అస్వస్థతకు గురి కావడానికి ప్రభుత్వ పర్యవేక్షణ లోపమే కారణమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్న ఇప్పటికీ విద్యాశాఖ, హోం శాఖ, మున్సిపల్ శాఖ మంత్రుల నియామకానికి దిక్కులేదు అని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. ప్రభుత్వంలోని అనేక శాఖల మీద పర్యవేక్షణ లేకపోవడం మూలంగానే ఇలాంటి ఘటనలు పునరావృతం



అవుతున్నాయని అన్నారు. ఏడాది పాలనలో గురుకుల విద్యను దిగజార్చారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో ఎవరెస్టు శిఖరం ఎత్తుగా ఉన్న గురుకులాల ప్రతిష్టను కాంగ్రెస్ భ్రష్టు పట్టించిందని అన్నారు. ప్రతిరోజు రాష్ట్రంలో ఏదో ఒక గురుకుల పాఠశాల, వసతీగృహంలో ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగుచూస్తున్నా ప్రభుత్వం కనీసం సమీక్షించడం లేదని మండిపడ్డారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. గిరిజన విద్యార్థి శైలజ మరణం ముమ్మాటికి ప్రభుత్వం హత్యే అని ఆరోపించారు. గురుకులాల్లో జరుగుతున్న సంఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్‌చేశారు. మధ్యాహ్నం భోజనం తిని అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలైన విద్యార్థులకు నాణ్యమైన చికిత్స అందించాలన్నారు.

# పాకిస్థాన్‌లో హింసాత్మకంగా నిరసనలు

## ఆరుగురు భద్రతా సిబ్బంది మృతి

## ఆర్మీకి షూట్? ఎట్ సైట్ ఆర్డర్స్

**ఇస్లామాబాద్, నవంబర్26(తెలంగాణ వీణ):**

పాకిస్థాన్ మాజీ ప్రధాని, తెహ్రీక్ -ఏ- ఇన్సాఫ్ (పీటీఐ) అధినేత ఇమ్రాన్ ఖాన్‌ను జైలు నుంచి విడుదల చేయాలంటూ ఆ పార్టీ మద్దతుదారులు చేపట్టిన భారీ నిరసన హింసాత్మకంగా మారింది. ఈ ఘటనలో నలుగురు పారామిలిటరీ సిబ్బంది, ఇద్దరు పోలీసులు మృతి చెందారు. దాదాపు 100మంది సెక్యూరిటీ సిబ్బంది గాయపడ్డారు. నిరసనలు హింసాత్మకంగా మారడం వల్ల, రాజధాని ఇస్లామాబాద్ ప్రాంతంలో ప్రభుత్వం భద్రతా చర్యలు కట్టుదిట్టం చేసింది. కనిపిస్తే కాల్చేయమని ఆర్మీకి ఆదేశాలు జారీ చేసింది. దీంతో ముందు జాగ్రత్తగా రాజధాని ఇస్లామాబాద్?లోని విద్యాసంస్థలకు మంగళవారం సెలవు ప్రకటించారు. మంగళవారం కూడా పీటీఐ మద్దతుదారుల నిరసనలు కొనసాగుతున్నాయి. ఇస్లామాబాద్, రావల్పిండికి వెళ్లే ప్రధాన రహదారులను మూసివేసిన ప్రభుత్వం, పెద్దఎత్తున భద్రతబలగాలను మోహరించింది. ఆయా నగరాలకు వెళ్లే రైళ్లు, మెట్రో బస్సుల సర్వీసులను కూడా నిలిపివేసింది. ఇస్లామాబాద్‌లోకి ప్రవేశించకుండా అడ్డుకున్న పోలీసులపై ఆందోళనకారులు దాడి చేశారు. ఈ ఘనటలో ఐదుగురు భద్రతాసిబ్బంది మృతి చెందారు. మరోవైపు పంజాబ్ ప్రావిన్స్‌లో ఒక పోలీసు అధికారి మరణించగా, మరో 119మంది తీవ్రంగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు. 22 పోలీసు వాహనాలకు నిప్పంటించారని చెప్పారు. ఆందోళనకారుల్లో నలుగురు మృతి చెందినట్లు ప్రకటించారు. ఇమ్రాన్ భార్య బుష్రాబీబీ నేతృత్వంలో ఆదివారం మొదలైన నిరసన ప్రదర్శన ఇస్లామాబాద్ చేరింది. ఇమ్రాన్ జైలు నుంచి విడుదలయ్యాకే తాము ఇంటికి వెళ్తామంటూ ఆయన భార్య బుష్రాబీబీ పేర్కొనటం వల్ల పీటీఐ శ్రేణులు బ్యారికేడ్లను దాటుకొని ఇస్లామాబాద్‌లోకి ప్రవేశించారు. ఆందోళనకారులను అడ్డుకున్న పోలీసులపై హింసాత్మక దాడులకు పాల్పడుతున్నారు. దీంతో ఆందోళనకారులపై పోలీసులు లాఠీఛార్జీ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే భద్రతా సమస్యలు ఉన్న ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను ప్రభుత్వం నిలిపివేసింది. అయితే ఇది ఎంతకాలం ఉంటుందని స్పష్టం చేయలేదు. పీటీఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్ 150కి పైగా క్రిమినల్ కేసుల్లో జైళ్లో ఉన్నారు.










# బాదాలో భారీగా పోలీసుల మోహరింపు

**ఆసిఫాబాద్, నవంబర్ 26 (తెలంగాణ వీణ):**

ఫుడ్ పాయిజన్‌తో మరణించిన వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ స్వగ్రామం బాదాలో పోలీసులు భారీగా మోహరించారు. శైలజ మృతదేహం ఆసిఫాబాద్ జిల్లా బాదా గ్రామానికి చేరుకున్నది. దీంతో ఆమె బంధువుల, గ్రామస్తులు అంబులెన్స్‌ను చుట్టుముట్టి నిరసన వ్యక్తం చేశారు. ఆమె డెడ్‌బాడీని అందులోని నుంచి దించకుండా అడ్డుకున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు వారందరిని అదుపులోకి తీసుకున్నారు. గ్రామాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని అడుగడుగునా మోహరించారు. గ్రామంలోకి ఇతరులు ఎవరూ రాకుండా పికెటింగ్ ఏర్పాటు చేశారు. సరైన ధృవపత్రాలు చూపిన తర్వాతే గ్రామానికి అనుమతిస్తున్నారు. మీడియాపై ఆంక్షలు విధించారు. కాగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తున్న ఎమ్మెల్యే కోవా లక్ష్మిని కూడా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహం వ్యక్తంచేసిన ఎమ్మెల్యే.. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తనను ఎందుకు వెళ్లనీయడం లేదని ప్రశ్నించారు. బాదాకు వెళ్లడానికి ఎవరికీ అనుమతి లేదని స్పష్టం చేశారు. సోమవారం రాత్రి ఎమ్మెల్యే కోవ లక్ష్మి నివాసంలోకి చొరబడిన పోలీసులు అక్రమంగా హౌస్ అరెస్టు చేశారు.

# మహారాష్ట్ర తరువాత సీఎం ఆయనే

**ముంబై, నవంబర్ 26 (తెలంగాణ వీణ):**

మహారాష్ట్ర ముఖ్యమంత్రి అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ప్రస్తుత అసెంబ్లీ గడువు నేటితో ముగియనుంది. ఇప్పటి వరకూ సీఎం ఎవరన్నదానిపై స్పష్టత రాలేదు. ఈ నేపథ్యంలో శివసేన (యూటీబీ) నేత సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కావొచ్చని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. 'మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిర్ణయిస్తారు. ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ ఇద్దరూ తమ పార్టీల కోసం సొంతంగా నిర్ణయాలు తీసుకోలేరు. ఈ రెండు పార్టీలు మోదీ, షా కనుసన్నల్లోనే నడుస్తాయి. ప్రస్తుతం బీజేపీకే అధిక మెజారిటీ ఉంది. కాబట్టి షిండే, పవార్‌కు సీఎం అయ్యే అవకాశం లేదు. నా అభిప్రాయం ప్రకారం.. మహా తదుపరి ముఖ్య మంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కావొచ్చు' అని రౌత్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ నెల 20న జరిగిన ఎన్నికల్లో బీజేపీకి 132, శివసేనకు 57, ఎన్సీపీకి 41 స్థానాలు లభించిన విషయం తెలిసిందే.



# జీడిమెట్ల పారి శ్రామిక వాడలో భారీ అగ్ని ప్రమాదం..

## ప్లాస్టిక్ బ్యాగుల తయారీ పరిశ్రమలో పెద్ద ఎత్తున మంటలు

**హైదరాబాద్, నవంబర్ 26(తెలంగాణ వీణ):**

జీడిమెట్ల పారిశ్రామి వాడలో మంగళవారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ప్లాస్టిక్ బ్యాగుల తయారీ పరిశ్రమలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా ప్రాంతానికి చేరుకుని మంటలు ఆర్పుతున్నారు. నాలుగు ఫైరింజన్‌లు, ఆరు వాటర్ ట్యాంకర్‌ల సాయంతో మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు.

# 29న సీడబ్ల్యూసీ సమావేశం

**ముంబై, నవంబర్ 26 (తెలంగాణ వీణ):**

మహారాష్ట్ర రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాలను మూటగట్టుకున్న నేపథ్యంలో ఆ పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశం కాబోతోంది. ఈ నెల 29న సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలోని అగ్ర నేతలందరూ ఈ సమా వేశంలో పాల్గొంటారు. మహారాష్ట్ర, హర్యానాల్లో గెలిచేందుకు మంచి అవకాశాలున్నా కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవడగానికి కారణాలు ఏమిటి..? లోపాలు ఎక్కడున్నాయ్..? అనే అంశాలు సీడబ్ల్యూ సమావేశంలో చర్చకు రానున్నాయి. అదేవిధంగా దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కూడా సమావేశంలో చర్చించనున్నారు. కాగా, ఈ మధ్య కాలంలో జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో, ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరాజయాలను చవిచూసింది. ఆ రెండు రాష్ట్రాల్లోనూ గెలుపు తమదేనన్న ధీమాతో కాంగ్రెస్ పార్టీ ఉంది. కానీ ఫలితాలు భిన్నంగా వచ్చాయి. హర్యానాలో పూర్తిగా అధికార బీజేపీకి వ్యతిరేక పవనాలు వీచినా.. ఆ పరిస్థితిని కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూలంగా మార్చుకోలేకపోయింది. మహారాష్ట్రలో కూడా మహాయుతి కూటమిపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. కానీ ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి దాన్ని తనకు అనుకూలంగా మలచుకోవడంలో విఫలమైంది.

# నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు

**న్యూఢిల్లీ, నవంబర్ 26 (తెలంగాణ వీణ):**

ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, హర్యాణా రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఆరు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఈసీ రిలీజ్ చేసిన షెడ్యూల్ ప్రకారం.. డిసెంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. డిసెంబర్ 10ని నామినేషన్లకు చివరి తేదీగా నిర్ణయించారు. డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు. డిసెంబర్ 20వ తేదీన పోలింగ్ ఉంటుంది. అదే రోజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తారు. కాగా, ఏపీలో మోపిదేవి వెంకటరమణా రావు, బీదమస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాలతో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయిన విషయం తెలిసిందే.ఽ




# గెలిస్తే..సరేసరి..లేకుంటే ట్యాంపరింగా?

## కెఎ పాల్ పిటిషన్‌పై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ,నవంబర్26(తెలంగాణ వీణ):**

గెలిస్తే ఇవిఎంలు మంచివి..లేకుంటే చెడ్డవా అంటూ సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈవీఎంలను రద్దుచేసి దేశవ్యాప్తంగా ఎన్నికల్లో మళ్లీ బ్యాలెట్ విధానాన్ని తీసుకుని రావాలంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈవీఎం విధానాన్ని రద్దు చేసి తిరిగి పేపర్ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల నిర్వహించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ కేఏ పాల్ పిటిషన్ దాఖలు చేశారు. విదేశాల్లో ఇప్పటికీ బ్యాలెట్ విధానాన్నే అనుసరిస్తున్నారని, భారత్ కూడా దాన్నే కొనసాగిస్తే బాగుంటుందని అన్నారు. అంతేకాకుండా.. ఎన్నికల సందర్భంగా దేశంలో రూ.వేల కోట్లలో అవినీతి జరుగుతోందని ఆరోపించారు.ఈ పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. 'ఇక్కడ ఏం జరుగుతోంది. మీరు గెలిస్తే ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయలేదు అంటారు. ఓడిపోతే మాత్రం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ జరిగిందంటారు. బ్యాలెట్ విధానాన్ని అనుసరించిన మాత్రాన అవినీతి ఆగిపోతుందని మీరు చెప్పగలరా?' అని ప్రశ్నించింది. అనంతరం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది.

# రెండో దశలో ఆరు కారిడార్లతో 116.4 కి.మీ ప్లాన్

## మెట్రో విస్తరణపై సిఎంతో చర్చించామన్న ఎన్‌విఎస్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్26(తెలంగాణ వీణ):**

ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో హైదరాబాద్ మెట్రో రైలు విజయవంతంగా నడుస్తోందని హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. మెట్రో రైలు ఏడేళ్లు పూర్తిచేసుకుందని.. ఇది నగర వాసులకే కాకుండా తెలంగాణకు గర్వకారణమని చెప్పారు.'మెట్రో రైలు మొదటి దశ నిర్మాణం సమయంలో నా దిష్టి బొమ్మలు దహనం చేశారు. అలా చేసినవాళ్లే నేడు పూలదండలతో సత్కరిస్తున్నారు. ముంబయి, చెన్నైలో భారీగా ఖర్చు చేసి మెట్రో విస్తరిస్తున్నారు. దురదృష్టవశాత్తు మన నగరంలో విస్తరణ లేకపోవడం వల్ల మూడో స్థానంలో ఉన్నాం. విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డితో సుదీర్ఘంగా చర్చించాం. మొత్తం మూడు కారిడార్లు విమానాశ్రయానికి కలిపేలా రెండో దశ ప్రతిపాదనలు సిద్ధం చేశాం. రెండో దశలో ఆరు కారిడార్లతో 116.4 కి.మీ ప్లాన్ చేశాం. ప్రస్తుతం ఐదు కారిడార్లకు డీపీఆర్‌లు సిద్ధం చేసి పంపించాం. మేడ్చల్ వైపు కారిడార్ కోసం డిమాండ్లు వస్తున్నాయి. మెట్రో రైలు కోసం కేంద్ర ప్రభుత్వం కొన్ని నిబంధనలు పెట్టింది. రెండో దశ పూర్తయితే మరింత పురోగతి సాధిస్తాం' అని ఎన్వీఎస్ రెడ్డి అన్నారు.

# డిజైన్ లేకుండానే సుందిళ్ల బ్యారేజీ 2ఏ బ్లాకు నిర్మాణం

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఇంజినీర్ల వెల్లడి

**హైదరాబాద్,నవంబర్26(తెలంగాణ వీణ):**

సుందిళ్ల బ్యారేజీలోని 2ఏ బ్లాకును డిజైన్ లేకుండానే నిర్మాణం ప్రారంభించినట్టు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఇంజినీర్లు తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ముందు మంగళవారం 16 మంది క్షేత్రస్థాయి ఇంజినీర్లు విచారణకు హాజరయ్యారు. గతంలో వారు దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ వారిని ప్రశ్నించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన డిజైన్లు, నాణ్యతకు సంబంధించిన అంశాలపై డీఈ, ఏఈఈలను జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు.రెండో బ్లాక్‌ను పరిగణనలోకి తీసుకొని సుందిళ్ల బ్యారేజీ 2ఏ బ్లాక్ నిర్మాణాన్ని డిజైన్ లేకుండానే ప్రారంభించినట్టు ఇంజినీర్లు తెలిపారు. అప్పటి చీఫ్ ఇంజినీర్ ఆదేశాల మేరకు పనులు చేపట్టినట్టు పేర్కొన్నారు. డిజైన్లు లేకుండా పనులు ఎలా చేపడతారని జస్టిస్ పీసీ ఘోష్ ఆక్షేపించారు. కొందరు ఇంజినీర్ల సమాధానాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన కమిషన్ ఛైర్మన్.. తప్పుదోవ పట్టించవద్దని స్పష్టం చేశారు. అఫిడవిట్‌లో ఒక సమాచారం, విచారణలో మరొక సమాచారం ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ విచారణలో ప్రమాణం చేసి అబద్ధం ఎలా చెబుతారని మండిపడ్డారు. అలా చేస్తే చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పనులకు సంబంధించిన ప్లేస్మెంట్ రిజిస్టర్లు, మెజర్మెంట్ బుక్స్ పై ఇంజనీర్ల సంతకాలు తీసుకొన్న కమిషన్ వాటిని స్వాధీనం చేసుకొంది. బుధవారం మరో 18 మంది ఇంజనీర్లను కమిషన్ విచారించనుంది.

# తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి

## త్వరగా మూడింటి అభివృద్ధికి చర్యలు

## కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సిఎం చర్చలు

## త్వరగా పూర్తి చేస్తామని హామీ

**న్యూఢిల్లీ,నవంబర్26(తెలంగాణ వీణ):**

రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతాల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.. ముఖ్యంగా వరంగల్ ఎయిర్ పోర్టు పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. భూ సేకరణ ఎంత తొందరగా పూర్తయితే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు నిర్మాణ పనులు చేపడతామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఎయిర్ పోర్టు నిర్మాణాలు చేపట్టాలని సీఎం ప్రతిపాదించారు.ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో సమావేశమయ్యారు. ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలోనే వరంగల్ విమానాశ్రయాన్ని నూటికి నూరుపాళ్లు పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. వరంగల్‌తోపాటు మరో మూడు.. పెద్దపల్లి, భద్రాద్రి కొత్త గూడెం, ఆదిలాబాద్ విమానా శ్రయాలను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తమను కోరారన్నారు. అయితే పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం విషయంలో ఫీజిబిలిటీ స్టడీ చేయాల్సి ఉందన్నారు. అందుకు సంబంధించిన నివేదిక సానుకూలంగా వస్తే.. అనంతరం భూసేకరణకు వెళ్ల వచ్చని ఆయన చెప్పారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయం మాత్రం రక్షణ శాఖ పరిధిలో ఉందని గుర్తు చేశారు. ఆ శాఖ నుంచి అనుమతి వస్తే.. ఆదిలాబాద్‌లో విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అదీకాక ఆదిలాబాద్‌కు ఓ వైపు చత్తీస్‌గఢ్, మరోవైపు మహారాష్ట్రలు సరిహద్దులు ఉన్నాయన్నారు. దీంతో ఆ దరిదాపుల్లో విమానాశ్రయం లేదని గుర్తు చేశారు. అక్కడ విమానాశ్రయం ఏర్పాటు చేస్తే చాలా మందికి ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు అభిప్రాయపడ్డారు. మరోవైపు వరంగల్ విమానాశ్రయం విషయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా వ్యవహరిస్తూ.. భూసేకరణకు ఇప్పటికే సర్క్యులర్ సైతం జారీ చేసిందని ఆయన వివరించారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా వరంగల్‌లో విమానాశ్రయాన్ని నిర్మిస్తామని ఆయన ప్రకటించారు. ఢిల్లీ పర్యటన కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ సోమవారం హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీగా గడుపుతున్నారు. మంగళవారం ఉదయం కేంద్ర పౌర విమానాయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. అంతకు ముందు పౌర విమానయాన శాఖ మంత్రి కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేయడంతో.. ఆయనకు ఎదురేగి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇద్దరు ఆలింగనం చేసుకున్నారు. ఆ తర్వాత తన కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలను కేంద్ర మంత్రి శాలువాలతో సత్కరించి.. తిరుమల శ్రీవారి ప్రతిమలను వారికి అందజేశారు. అనంతరం వారు.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతోపాటు ఆ శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.తెలంగాణలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటుకు అనుమతితోపాటు వరంగల్ విమానాశ్రయం అంశాలపై వారు కులంకుషంగా చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్రమంత్రులను సైతం సీఎం రేవంత్ రెడ్డి కలవనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు,నిధులు తదితర అంశాలను ఈ సందర్భంగా వారితో సీఎం చర్చించనున్నారు.

# ఉపాధ్యాయుల గణాంకాలపై సర్కారు ఫోకస్

## సర్కారు బడుల్లో టీచర్ల లెక్కలు తీస్తున్న అధికారులు

**హైదరాబాద్, నవంబర్ 26 (తెలంగాణ వీణ):**

రాష్ట్రంలో పాఠశాలల్లో ఉపాధ్యాయుల గణాంకాలపై తెలంగాణ సర్కారు ఫోకస్ పెట్టింది. బడిలో పిల్లలకు ఉన్న టీచర్లకు పొంతన ఉందా లేదా అనే దానిపై విద్యాశాఖ అధికారుల ఆరా తీయగా సంచలన విషయాలు బయటపడ్డాయి. ఈ ఏడాది విద్యాసంవత్సరంలో దాదాపు 2 వేల పాఠశాలల్లో ఒక్క స్టూడెంట్ కూడా చేరలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. విద్యాశాఖ అధికారుల లెక్కల ప్రకారం రాష్ట్రంలో2024-25 సంవత్సరానికి గాను 1899 బడుల్లో జీరో ఎన్‌రోల్‌మెంట్ నమోదైంది. ఈ పాఠశాలల్లో అప్పటికే 580 మంది టీచర్లు ఉన్నారు. ఎవరైనా స్టూడెంట్స్ చేరకపోతారా అని ఎదురుచూసిన విద్యాశాఖకు నిరాశ ఎదురుకాగా పిల్లలు లేని స్కూల్స్‌లో టీచర్లు ఏం చేస్తారని వారిని ఇతర స్కూల్స్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. తెలంగాణలో మొత్తం 26,101 పాఠశాలలు ఉన్నాయి. ఈ ఏడాది విద్యార్థుల బడిబాట తర్వాత ఏ స్కూల్‌లో ఎంతమంది చేరారు. ఎంతమంది స్టూడెంట్స్ ఉన్నారు అనే లెక్కలు అధికారులు తీశారు. 1899 పాఠశాలల్లో ఒక్కరు కూడా చేరలేదు. ఇందులో 1818 ప్రాథమిక పాఠశాలలు కాగా.. 48 యూపీఎస్, 33 హైస్కూల్స్ ఉన్నాయి. పదిమందిలోపే పిల్లలున్న పాఠశాలలు 4 వేల 314 ఉన్నాయి. అందులో 3326 మంది టీచర్లు పాఠాలు చెబుతున్నారు. ఒక స్టూడెంట్ నుంచి 10 మంది వరకు ఉన్న పాఠశాలలు %-% 2415 , 2746 టీచర్లు పని చేస్తున్నారు. మారుమూల గ్రామాల్లో సైతం ప్రైవేటు పాఠశాలల వైపు పేరెంట్స్ మొగ్గు చూపుతుండటంతో ఎన్ రూల్‌మెంట్ తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రంలో హైస్కూల్స్‌లో స్టూడెంట్స్ తక్కువగా ఉన్నా విద్యాప్రమాణాలపై ఎఫెక్ట్ పడకుండా ఉండటం కోసం సబ్జెక్టులకు సరిపడా టీచర్స్‌ను కొనసాగిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 మందికి పైగా స్టూడెంట్లున్న స్కూళ్లు 9,963 ఉండగా.. వాటిలో 4313 ప్రైమరీ, 1532 యూపీఎస్, 4118 ప్రైమరీ స్కూళు న్నాయి. వీటిలో 75,023 మంది టీచర్లు పనిచేస్తున్నారు. ప్రతి స్కూల్?లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అధికారులు టీచర్లను అలాట్ చేస్తున్నారు. అయితే ప్రైమరీ స్కూళ్లే కాదు.. హైస్కూళ్లు కూడా జీరో ఎన్?రోల్?మెంట్ ఉండగా, సింగిల్ డిజిట్ స్కూల్‌లు కూడా ఉండటం కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

# జూనియర్ లెక్చరర్ ఎకనామిక్స్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, నవంబర్ 26 (తెలంగాణ వీణ):**

తెలంగాణ జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీకి సంబంధించి ఇప్పటికే కొన్ని సబ్జెకుల ఫలితాలు వెల్లడైన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా జేఎల్ ఎకనామిక్స్ ఫలితాలను టీజీపీఎస్సీ తాజాగా విడుదల చేసింది. ఎకనామిక్స్, ఎకనామిక్స్ ఉర్దూ మీడి యం పోస్టులకు ఎంపికైన వారి ఫలితాలను ప్రకటించింది. ఇందుకు సంబంధించిన వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ తెలిపారు. మరోవైపు జూనియర్ లెక్చరర్ (జేఎల్) పోస్టుల భర్తీలో భాగంగా ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగుతుంది. నేడు మరి కొంతమంది అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు టీజీపీఎస్సీ ఓ ప్రకటనలో ప్రకటించింది. బోటనీ, హిందీ, తెలుగు, జువాలజీ అభ్యర్థులకు మంగళవారం ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో వెరిఫికేషన్‌ను నిర్వహిస్తామని టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ తెలిపారు. ఈ రోజు సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు గైర్హాజరైన వారికి ఈ నెల 27న (బుధవారం) రిజర్వ్‌డేలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు పరీక్ష ఫీజు కట్టవల్సిన గడువును ఇంటర్మీడియట్ బోర్డు పొడిగించింది. నవంబర్ 27వ తేదీతో తుది గడువు ముగియనుండగా.. దానిని డిసెంబర్ 3వ తేదీ వరకు పొడిగించినట్టు బోర్డు కార్యదర్శి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రూ.100 ఆలస్య రుసుముతో డిసెంబర్ 12వ తేదీ వరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబర్ 17వ తేదీ వరకు, రూ. 1000 ఆలస్య రుసుముతో డిసెంబర్ 24, రూ.2000 ఆలస్య రుసుముతో జనవరి 1 వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు.జేఈఈ మెయిన్స్ తొలి విడతకు దరఖాస్తు ప్రక్రియ ముగిసిన సంగతి తెలిసిందే. దరఖాస్తుల్లో దొర్లిన తప్పుల సవరణకు నవంబర్ 26, 27 తేదీల్లో అవకాశం ఇస్తున్నట్లు ఎన్‌టీఏ వెల్లడించింది.



# నన్ను సెకండ్‌హ్యాండ్ అన్నారు : సమంత

నాగచైతన్యతో విడాకుల గురించి సమంత తాజాగా మరోసారి స్పందించారు. డివోర్స్ తర్వాత తనపై చాలా రూమర్స్ వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎన్నో ట్రోలింగ్స్‌ను ఎదుర్కొన్నట్లు చెప్పుకొచ్చారు. కొందరు తనను 'సెకండ్ హ్యాండ్' అని కామెంట్ చేశారని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సమంత మాట్లాడుతూ.. 'విడాకులు తీసుకుంటే దాన్ని జనం ఫెయిల్యూర్‌గా పరిగణిస్తారు. ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవడం చాలా కష్టంగా ఉంటుంది. పెళ్లైన నాలుగేళ్లకే చైతన్యతో విడాకులు తీసుకున్న తర్వాత నేను ఎన్నో తీవ్రమైన ట్రోలింగ్స్‌ను ఎదుర్కొన్నా. నన్ను కొందరు 'సెకండ్ హ్యాండ్' అని కామెంట్ చేశారు. నాపై చాలా రూమర్స్ వచ్చాయి. ఎన్నో అబద్ధాలు వ్యాప్తి చెందాయి. అవన్నీ నిజం కాదని చాలా సార్లు బయటకు వచ్చి చెప్పాలని అనిపించింది. కానీ చెప్పడం వల్ల ప్రయోజనం ఏమీ ఉండదని ఆగిపోయాను' అంటూ సామ్ చెప్పుకొచ్చింది.

# అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకేలో శ్రీలీల

టాలీవుడ్ యాక్టర్ బాలకృష్ణ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న టాక్ షో అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే. బాలకృష్ణ సీజన్ 4లో ఎంటర్‌టైన్ మెంట్ డోస్ పెంచుతూ కొత్త కొత్త సెలబ్రిటీలతో సందడి చేస్తున్నాడు. ఇటీవలే పుష్ప 2 ది రూల్ ప్రమోషన్స్‌లో భాగంగా పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకేలో బాలకృష్ణతో సందడి చేశాడని తెలిసిందే. ఈ ఎపిసోడ్ కూడా నెట్టింట వైరల్ అవుతోంది. భగవంత్ కేసరిలో బాలకృష్ణతో కలిసి నటించిన విషయం తెలిసిందే. ఈ ఇద్దరి కాంబోకు మంచి ప్రశంసలు దక్కాయి. తాజాగా బాలయ్య, శ్రీలీల మరోసారి సందడి చేయబోతున్నారన్న వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజాగా మరో అతిథిగా డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీలను ఫైనల్ చేశారు మేకర్స్. శ్రీలీల అన్‌స్టాపబుల్ తాజా ఎపిసోడ్ షూట్‌లో జాయిన్ అయింది. స్లీవ్ లెస్ టాప్, చీరకట్టులో క్యారవాన్ ముందు హొయలు పోతున్న స్టిల్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇంతకీ శ్రీలీల ఎపిసోడ్ ప్రోమో ఎప్పుడొస్తుందనేది తెలియాల్సి ఉంది. అన్‌స్టాపబుల్ షోలో శ్రీలీల తర్వాత రాబోయే గెస్ట్ నవీన్ పొలిశెట్టి అని ఫిలింనగర్ సర్కిల్ టాక్.



# 27కు రాంగోపాల్ వర్మ విచారణ వాయిదా

ప్రముఖ టాలీవుడ్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. ఈనెల 27కు ఏపీ హైకోర్టు విచారణను వాయిదా వేసింది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్‌పై ఫొటోలు మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన వ్యవహారంలో రాంగోపాల్ వర్మపై ఒంగోలు, విశాఖ, గుంటూరు జిల్లాలో కేసులు నమోదయ్యాయి. ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసులో పోలీసులు రెండు సార్లు నోటీసులు అందించినా వర్మ విచారణకు హాజరుకాలేదు. దీంతో వర్మ కోసం పోలీసులు హైదరాబాద్, తమిళనాడులో గాలింపు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో హైకోర్టులో ఆర్జీవీ ముందస్తు బెయిల్ కోరుతూ పిటిషన్ వేశారు. ఆర్జీవీ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరుగగా విచారణ రేపటికి వాయిదా పడింది. ఈ నెల 23న కోయంబత్తూరులో షూటింగ్‌లో పాల్గొన్నట్టు తెలియజేస్తూ.. యాక్టర్లతో దిగిన ఫొటోలను ఎక్స్‌లో ట్వీట్ చేశాడు వర్మ. ఈ నేపథ్యంలో ఏపీ పోలీసులు రాంగోపాల్ వర్మ కోసం కోయంబత్తూరు వెళ్లినట్టు సమాచారం. ఈ కేసులో ఇప్పటికే వర్చువల్‌గా విచారణకు హాజరవుతారని వర్మ లీగల్ టీం పోలీసులకు తెలియజేసిన విషయం తెలిసిందే. ఒంగోలు పోలీసులు మొదట హైదరాబాద్‌లోని ఆర్జీవీ ఇంటికి కూడా వెళ్లారు. అయితే వర్మ అక్కడ లేకపోవడంతో పోలీసులు గాలింపు ముమ్మరం చేశారని తెలిసిందే. వర్మ ఫోన్ స్విచాఫ్ వస్తున్నట్టు కూడా వార్తలు వచ్చాయి.



# ఇక్కడ ప్రతిదీ కష్టమే : కృతిసనన్



ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చితనకంటూ ప్రత్యేకంగా ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది కృతిసనన్. తెలుగులో మహేశ్ బాబుతో వన్ నేనొక్కడినే, నాగచైతన్యతో దోచెయ్ సినిమాల్లో మెరిసిన ఈ భామ ప్రస్తుతం హిందీపైనే ఫోకస్ పెట్టిందని తెలిసిందే. ఈ బ్యూటీ 2024 ఈవెంట్‌లో సందడి చేసింది. ఈ సందర్భంగా పాల్గొన్న ఇంటర్వ్యూలో ఇండస్ట్రీలో నెపోటిజమ్ (బంధు ప్రీతి)తోపాటు తన డ్రీమ్ రోల్ ఏంటో చెప్పుకొచ్చింది. డ్రీమ్ రోల్ గురించి మాట్లాడుతూ.. నాకు సూపర్ ఉమెన్ పాత్ర చేయాలని ఉంది. పూర్తిగా నెగెటివ్ పాత్రలో నన్ను నేను ఆవిష్కరించు కోవాలను కుంటున్నానని చెప్పింది. నెపోటిజమ్‌కు ఇండస్ట్రీ పెద్దగా బాధ్యత వహించదని నేను భావిస్తున్నా. కానీ ఈ విషయంలో మీడియా, ప్రేక్షకులు చాలా కీలక పాత్ర పోషిస్తారు. కొందరు స్టార్ కిడ్స్ పట్ల మాత్రం మీడియా ఎలా వ్యవహరిస్తుందో ప్రేక్షకులు చూడాలను కుంటారు. ప్రేక్షకులు ఆ స్టార్ కిడ్స్ పట్ల ఆసక్తి చూపించడం వల్ల వారితో సినిమా చేయాలని ఇండస్ట్రీ భావిస్తుంది. ఇది ఒక సర్కిల్ అని నేనను కుంటున్నానంది. వీ ు ం ు ప్రతిభా వంతులైతే ఇండస్ట్రీకి చేరుకుంటారు. ప్రతిభావంతులు కాకపోతే, ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వలేకపోతే, అక్కడికి చేరుకోలేరు. నేను వచ్చినప్పటి నుంచి ఇండస్ట్రీ నాకు సాదర స్వాగతం పలికింది. మీరు సినిమా బ్యాక్ గ్రౌండ్ నుంచి రానప్పుడు.. మీరు కోరుకున్నది అందుకునేందుకు సమయం పడుతుంది. మ్యాగజైన్ కవర్‌లో చోటు సంపాదించుకోవడానికి కూడా టైం పడుతుంది. కాబట్టి ప్రతిదీ కొంచెం కష్టంతోనే కూడుకుని ఉంటుందని చెప్పుకొచ్చింది.




Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written